


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 9 జూన్ 2026

పేజీలు : 16


# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరి తగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. సోమవారం నస్పూర్‌లోని సమీ కృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించి న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్‌లతో కలిసి ఆయన అర్జిదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన రాజు గౌడ్ తాను డిగ్రీ, పీజీడీసీఏ, డీఈడీ పూర్తి చేసి గతంలో కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# వార్డు సభలతో ప్రజా సమస్యలకు పరిష్కారబాట



ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రామ,డివిజన్,వార్డు సభలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక **99** రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న ఈసభల ద్వారా సంక్షేమ పథకాల అమలు,అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.



వరి ధాన్యం కొను గోలు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సోమవారం సాయంత్రం సారంగాపూర్ మండల కేంద్రం, యాకర్ పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకు న్నారు.



# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి

# వార్డు సభలతో ప్రజా సమస్యలకు పరిష్కారబాట





**మంచిర్యాలరూరల్ జూన్08(ప్రజాజ్యోతి)** ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రామ,డివిజన్,వార్డు సభలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న ఈసభల ద్వారా సంక్షేమ పథకాల అమలు,అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.సోమవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31,32 డివిజన్లకు సంబంధించిన డివిజన్ సభలో పాల్గొన్న కలెక్టర్, పారిశుధ్యం,ఓటరు జాబితా సవరణ,రోడ్డు భద్రత,ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి అంశాలపై ప్రజలకు వివరించారు.తడి,పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్య,వైద్యం, మహిళా భద్రత,సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో పాటు ఈ విద్యా సంవత్సరం నుంచి అల్పాహార పథకాన్ని కూడా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) చంద్రయ్య, మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,కార్పొరేషన్ కమీషనర్ జి.అన్వేష్, నస్పూర్ తహసీల్దార్ సంతోష్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దంపేట గ్రామంలో షీ టీమ్ అవగాహన సదస్సు

## మహిళల భద్రత, రక్షణ, సమస్యల పరిష్కారానికి షీ టీమ్

## ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి







**మంచిర్యాల, 8, జూన్ (ప్రజాజ్యోతి ):**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యక్రమం)లో భాగంగా హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్రామ సభలో మహిళలకు షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి నాయకత్వంలో సిబ్బంది మహిళలకు భద్రత, రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వివాహిత మహిళలు సమాజంలో, కార్యాలయాల్లో, సామాజిక మాధ్యమాల్లో మరియు ఇతర వ్యక్తుల ద్వారా ఎదుర్కొనే వేధింపులు ప్రస్తుతం ప్రధాన సమస్యగా మారాయని అన్నారు. కుటుంబ గౌరవం, భయం లేదా ఇతర కారణాల వల్ల చాలా మంది మహిళలు తమకు ఎదురయ్యే వేధింపులను బయటపెట్టలేకపోతున్నారని తెలిపారు.మహిళల భద్రత కోసం పోలీసు శాఖతో పాటు మహిళా రక్షణ చట్టాలు, షీ టీమ్స్ వంటి ప్రత్యేక విభాగాలు నిరంతరం సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రయాణాల సమయంలో, బస్‌స్టాప్‌లు, రైల్వే స్టేషన్లు, కాలనీలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించడం, వెంబడించడం, అసభ్యకరంగా మాట్లాడడం, అసభ్య సైగలు చేయడం లేదా వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేస్తూ బెదిరింపులకు పాల్పడినట్లయితే వెంటనే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇలాంటి ఘటనలపై రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ నంబర్ 8712659385 లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దంపేట సర్పంచ్ జాడి వెంకటేష్, వ్యవసాయ విస్తరణ అధికారి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి రూపాదేవి, మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. గ్రామ మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో హాజరై షీ టీమ్ సేవలు, మహిళా భద్రతా చట్టాలపై అవగాహన పొందారు.

## దళిత మహిళా చైర్‌పర్సన్‌కు అవమానం



**రామకృష్ణాపూర్,జూన్ 8 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన వార్డు సభ ఫ్లెక్సీలో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిశెల సంధ్యారాణి ఫోటో లేకపోవడంపై వివాదం చెలరేగింది. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్యేనని పాలకవర్గ నాయకులు ఆరోపించారు. చైర్‌పర్సన్‌ను, పాలకవర్గాన్ని అధికారులు తరచూ అవమానిస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సహకరించకుండా అభివృద్ధి పనులకు ఆటంకాలు కల్పిస్తున్నారని విమర్శించారు. ఈ ఘటనపై అధికారులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ భూమన్న గౌడ్, సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్, రమిడి కుమార్, జాడి శ్రీనివాస్, రామిడి ఉమా, అనిల్ రావు,మంద వేణు ఓదెలు, మేకల రమేష్, సధి, చంద్ర మౌళి, రామిడి లక్ష్మీకాంత్, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విచారణలో ఉన్న వ్యక్తికి ఖాజీ పదవా?

### మీర్ తాహెర్ అలీ హష్మీ

### నియామకంపై బాధితుల అభ్యంతరం





**ఆసిఫాబాద్ జూన్ 8 ప్రజా జ్యోతి** రేష్మా బేగం అనుమానాస్పద మరణం కేసులో విచారణ ఎదుర్కొంటున్న మీర్ తాహెర్ అలీ హష్మీని ప్రభుత్వ ఖాజీగా నియమించడంపై తీవ్ర వివాదం చెలరేగింది. ఈ నియామకాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కేసు విచారణ కొనసాగుతుండగానే, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి ఖాజీ వంటి కీలక మతపరమైన పదవి ఇవ్వడం సముచితం కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివాహాలు, విడాకులు, వారసత్వం వంటి సున్నితమైన అంశాలను పరిష్కరించే ఖాజీ పదవిలో వివాదాస్పద వ్యక్తి ఉంటే ముస్లిం సమాజ గౌరవానికి భంగం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాలు, సామాజిక విలువలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పునరాలోచించాలని, నిజానిజాలు తేలే వరకు నియామకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం స్వీకరించిన అధికారులు పూర్తి వివరాలు పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు వారు పేర్కొన్నారు

# ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలి

### ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి
### ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి లింగం
### ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం



**మంచిర్యాల, 8, జూన్ (ప్రజాజ్యోతి )**రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మంచిర్యాల జిల్లా సమితి డిమాండ్ చేసింది. రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మంచి ర్యాల జిల్లా కార్యదర్శి లింగం రవి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది యువత ఉన్నత విద్యను పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, వివిధ ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నా వాటి భర్తీ ప్రక్రియ ఆశించిన స్థాయిలో జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఒకవైపు నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురవుతుండగా, మరోవైపు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు సిబ్బంది కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రంలోని అనేక శాఖల్లో ఖాళీలు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం వాటిపై సమగ్ర సమాచారాన్ని ప్రజలకు వెల్లడించడం లేదని పేర్కొన్నారు. శాఖల వారీగా మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి బదులుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం వల్ల ఉద్యోగ భద్రత దెబ్బతింటోందని, యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, ఇది సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకుల కొరతతో పాటు మౌలిక వసతుల సమస్యలు విద్యా వ్యవస్థను బలహీనపరుస్తున్నాయని తెలిపారు. మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతు న్నాయని ఆరోపించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి తగిన నిధులు కేటాయించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సులు మరియు ఇతర సిబ్బంది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయడం, ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయడం, కాంట్రాక్టు–ఔట్‌సోర్సింగ్ విధానాలకు బదులుగా శాశ్వత నియామకాలు చేపట్టడం, టీజీపీఎస్సీ ద్వారా వార్షిక నియామక క్యాలెండర్ విడుదల చేయడం, ప్రభుత్వ విద్యా మరియు వైద్య రంగాలను బలోపేతం చేయడం, ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం, నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా పారదర్శక నియామక విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి మహేష్, దేవి పోచన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయడం దారుణం

### ఆసంపెల్లి సంపత్ కుమార్



**చెన్నూరు జూన్ 8 ప్రజా జ్యోతి** చెన్నూరు నియోజకవర్గం లోని కోటపల్లి మండలంలో బీఆర్ఎస్ నాయకులపై నమోదైన కేసులను ఆ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కోటపల్లి మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు ఆసంపెల్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బాల్క సుమన్‌పై రాజకీయ కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. రెండు నెలల వ్యవధిలోనే పలుమార్లు కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం వెనుక రాజకీయ ఉద్దేశాలే ఉన్నాయని అన్నారు. బాల్క సుమన్‌కు మద్దతుగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులపై కూడా కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాలపై, ప్రజాప్రతినిధులపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు మాత్రం ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. అధికార పార్టీ నాయకులకు ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీల నాయకులకు మరో న్యాయం అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, ఆ హక్కును కాలరాస్తూ కేసులతో భయపెట్టాలని చూడటం సరైన విధానం కాదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడటం మానుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల పీఏసీఎస్ చైర్మన్ సాంబగౌడ్, మండల నాయకులు కొట్టె నారాయణ, రాళ్లబండి శ్యామ్, సోషల్ మీడియా వింగ్ నాయకుడు కామెర పవన్ కుమార్, చకినారపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో నూతన సెల్ పాయింట్ ప్రారంభం

### సామెల సర్పంచ్ సంతోష్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం



**ఆసిఫాబాద్ జూన్ 8 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో సెండే సిద్దు నూతనంగా ఏర్పాటు చేసిన సెల్ పాయింట్ దుకాణాన్ని సామెల గ్రామ సర్పంచ్ సంతోష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ, యువ పారిశ్రామికవేత్తలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో అడుగుపెట్టిన సెండే సిద్దు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు గురునులే వెంకటేష్, గురునులే పోచయ్య, సెండే అనారావు, గురునులే తిరుపతి తదితరులు పాల్గొని నిర్వాహకుడు సెండే సిద్దుకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సెల్ పాయింట్ ద్వారా ప్రజలకు మెరుగైన మొబైల్ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు

## విద్య, వైద్యం పేదలకు అందని ద్రాక్ష

### ప్రభుత్వ రంగాలను బలోపేతం చేయాలి: సీపీఎం భూపాల్



**ఆసిఫాబాద్ జూన్ 8 ప్రజా జ్యోతి** తెలంగాణలో పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారుతున్నాయని, ప్రభుత్వాలు రెండు రంగాలను బలోపేతం చేసి అందరికీ అందుబాటులోకి తేవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రుల్లో సౌకర్యాలు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీంతో పేదలు ప్రైవేటు విద్యా సంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్య రంగాలకు అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, వైద్య సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని, విద్య, వైద్యాన్ని హక్కులుగా అమలు చేసి వ్యాపార వస్తువులుగా మార్చే విధానాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య, పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, కార్యదర్శి వర్గ సభ్యుడు కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్, గకుమార్, గోడిసెల కార్తీక్, నాయకులు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**బహుజన రక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత క్రైస్తవ నాయకుడు కాశీ సతీష్ కుమార్ మాదిగ**

**జస్టిస్ కే.జి. బాలకృష్ణన్ కమిషన్‌కు వినతిపత్రం**



**మంచిర్యాల, 8, జూన్ (ప్రజాజ్యోతి ):**దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు షెడ్యూల్డ్ కుల హోదా కల్పన అంశాన్ని పరిశీలిస్తున్న జస్టిస్ కే.జి. బాలకృష్ణన్ నేతృత్వంలోని కమిషన్‌ను సోమవారం న్యూఢిల్లీలో బహుజన రక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత క్రైస్తవ నాయకుడు కాశీ సతీష్ కుమార్ మాదిగ కలిశారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కుల హోదా, రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించాలని కోరుతూ కమిషన్‌కు వినతిపత్రం సమర్పించారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సామాజిక న్యాయం, మత స్వేచ్ఛ సూత్రాలకు అనుగుణంగా దళిత క్రైస్తవులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. చారిత్రకంగా 1936 షెడ్యూల్డ్ కులాల ఆర్డర్ ద్వారా క్రైస్తవులను షెడ్యూల్డ్ కులాల జాబితా నుంచి మినహాయించారని, అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం జారీ చేసిన 1950 రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్ ద్వారా ఎస్సీ హోదాను కేవలం హిందువులకు మాత్రమే పరిమితం చేశారని తెలిపారు. దీంతో క్రైస్తవ మతంలోకి మారిన దళితులు తమ ఎస్సీ హోదా, రిజర్వేషన్ హక్కులను కోల్పోయారని వివరించారు. 1956లో సిక్కు మతస్థులను, 1990లో బౌద్ధ మతస్థులను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చినప్పటికీ, దళిత క్రైస్తవులు మరియు దళిత ముస్లింలు ఇప్పటికీ ఆ జాబితాకు వెలుపలే ఉన్నారని పేర్కొన్నారు. గతంలో క్రైస్తవ మిషనరీలు నిర్వహించిన విద్యాసంస్థలు, ఆసుపత్రులు, హాస్టళ్లు, సంక్షేమ కేంద్రాల ద్వారా దళిత క్రైస్తవులకు విద్యా, సామాజిక, ఆర్థిక సహకారం లభించేదని, అయితే కాలక్రమేణా ఆ అవకాశాలు తగ్గిపోవడంతో వారు విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధిలో వెనుకబడ్డారని తెలిపారు. మత మార్పిడి జరిగినప్పటికీ కుల వివక్ష పూర్తిగా తొలగిపోలేదని, వివాహాలు, సమాధి స్థలాలు, సామాజిక సంబంధాలు, గ్రామీణ జీవన విధానంలో ఇప్పటికీ దళిత క్రైస్తవులు వివక్షను ఎదుర్కొంటున్నారని కాశీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ వెనుకబాటుతనాన్ని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిని బీసీ–సీ వర్గంలో చేర్చి పరిమిత రిజర్వేషన్ కల్పించినప్పటికీ, అది వారి జనాభా, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా సరిపోవడం లేదని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వ హక్కు, ఆర్టికల్ 15 వివక్ష నిషేధం, ఆర్టికల్ 16 ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, ఆర్టికల్ 25 మత స్వేచ్ఛ హక్కును కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. కేవలం మత మార్పిడి కారణంగా ఒక వ్యక్తి రాజ్యాంగ పరిరక్షణలను, సామాజిక న్యాయ హక్కులను కోల్పోవడం న్యాయసమ్మతం కాదన్నారు. దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కుల హోదాను పునరుద్ధరించాలని, 1950 రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్‌లోని పేరా–3ను తొలగించి మత ఆధారిత పరిమితిని రద్దు చేయాలని, బీసీ–సీ రిజర్వేషన్ శాతాన్ని గణనీయంగా పెంచాలని, ప్రత్యేక రిజర్వేషన్ వర్గాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్సీ వర్గీకరణలో ప్రత్యేక ఉపవర్గం ఎస్‌సీ–ఈ ఏర్పాటు చేసి తగిన రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవులు చారిత్రకంగా కుల వివక్షకు గురైన వర్గమని, మత మార్పిడి జరిగినప్పటికీ వారి సామాజిక, ఆర్థిక, విద్యా వెనుకబాటుతనం కొనసాగుతోందని కాశీ సతీష్ కుమార్ అన్నారు. వారికి షెడ్యూల్డ్ కుల హోదా, రిజర్వేషన్ ప్రయోజనాలు, రాజ్యాంగ పరిరక్షణలు కల్పించడం సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధ బాధ్యత అని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు న్యాయం జరిగేలా కమిషన్ తగిన సిఫార్సులు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి.

## సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్

**జన్నారం,జూన్8(ప్రజాజ్యోతి)**గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు ముగింపు కార్యక్రమం లో భాగంగా సోమవారం రోజున జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, మరియు పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రేషన్ కార్డులు, రైతు భరోసా ఇతర పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. రానున్న వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.శాంతి భద్రతలు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్సై జన్నారం మండలంలోని పూనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఎస్సై ఉదయ్ కిరణ్ శాంతిభద్రతలు, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ ఉదయ్ కిరణ్



మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లైసెన్సు మరియు సరియైన పత్రాలు ఉంచుకోవాలని అన్నారు దూరంగా ఉండాలని రాత్రి సమయంలో అనవసరంగా రోడ్లపై తిరగడం మానుకోవాలని తెలిపారు మైనర్ బాలురకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇచ్చినట్లయితే వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విజయకుమార్ పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా ఉప సర్పంచ్ అప్పాల జలపతి, బిల్ కలెక్టర్ అనీల్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా పంపిణీ చేయాలి మంచిర్యాల డిసిసి ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి



**తాండూర్ జూన్ 8 ప్రజాజ్యోతి** యూరియాను రైతులకు సక్రమంగా పంపిణీ చేయాలనీ మంచిర్యాల డిసిసి ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరులతో వారు మాట్లాడుతూ తాండూరు మండలానికి ఐదు మెట్రిక్ టన్నుల యూరియాను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా యూరిన్ విక్రయిస్తున్నదన్నారు. ఆన్లైన్లో బుకింగ్ చేసుకున్న రైతులను డీలర్లు ఇబ్బందులు గురి చేస్తున్నారని, యూరియాను అధిక ధరలకు విక్రయించి అక్రమాలకు పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆన్లైన్లో బుకింగ్ చేసిన రైతులకు యూరియాని సక్రమంగా పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో అక్రమాలు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే గ్రామసభ లక్ష్యమని మాదారం సర్పంచ్ లక్ష్మణ్..

**అంగన్వాడీ టీచర్ కు ఘనసన్మానం...**



**తాండూర్ జూన్ 8 ప్రజజ్యోతి** ప్రజల సమస్యలను పరిష్కరించడమే గ్రామసభ లక్ష్యమని మాదారం సర్పంచ్ లక్ష్మణ్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మాదారంలో గ్రామసభలో భాగంగా రిటైర్డ్ అయిన అంగన్వాడీ టీచర్ కల్వకొనల అనసూర్య దంపతులను దంపతులకు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ససూరం రవీందర్ రెడ్డి. ఎంపీడీవో శ్రీనివాస్. డి ఈ మల్లయ్య. ఏ ఈ మనోహర్. సర్పంచ్ కృష్ణ పల్లి లక్ష్మణ్. ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి వార్డు సభ్యులు గొర్లపల్లి బాణేష్ మరియు మీసా లలిత ఉట్లంచర్ల సౌమ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు మాదారం డీలర్ శంకరయ్య పంచాయతీ కార్యదర్శి అల్లావుద్దీన్ మరియు సురేందర్ పాల్గొన్నారు..

## టేకుమట్లలో ఉచిత వైద్య శిబిరం



జైపూర్, జూన్ 8 ప్రజా జ్యోతి సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో గ్రామస్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టిపిపి ఈడీ సీహెచ్ చిరంజీవి మాట్లాడుతూ ప్లాంట్ ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులను ముందస్తుగా గుర్తించి వ్యాధి నివారణ చర్యలు చేపట్టేందుకు ఇవి ఉపయోగపడతాయని చెప్పారు. గ్రామ ప్రజలు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వైద్యురాలు డా. జానకి మాట్లాడుతూ శిబిరంలో 41 మంది మహిళలు, వృద్ధులు, ఇతర రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్ హద్దురాళ్ల తొలగింపు



జైపూర్, జూన్ 8: ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని ఇందారం గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 50లో అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌కు సంబంధించిన హద్దురాళ్లను సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్-114 ప్రకారం నిబంధనలు పాటించకుండా వెంచర్ ఏర్పాటు చేసినట్లు గుర్తించినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తెలిపారు. చట్ట ప్రకారం 15 రోజుల ముందుగానే నోటీసు జారీ చేసినప్పటికీ నిర్వాహకులు ఎలాంటి అనుమతులు పొందలేదని, దీంతో వెంచర్‌లోని హద్దురాళ్లను తొలగించినట్లు వివరించారు.అక్రమ లేఅవుట్లలో ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి ఇబ్బందులు పడొద్దని, అన్ని ప్రభుత్వ అనుమతులు ఉన్న వెంచర్లలోనే స్థలాలు కొనుగోలు చేయాలని సూచించారు. గ్రామంలో ఎక్కడైనా అక్రమంగా లేఅవుట్లు ఏర్పాటు చేసినట్లు గుర్తిస్తే ఇదే విధంగా చర్యలు తీసుకుంటామని, సంబంధిత వ్యక్తులు చట్టబద్ధంగా అనుమతులు పొందాలని ఇందారం సర్పంచ్ ఫయాజుద్దీన్ హెచ్చరించారు.

# 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో 39వ డివిజన్ లో వార్డు సభ

### ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ -- మూడు ట్రాన్స్‌ఫార్మర్ల ప్రారంభం

### ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు





మంచిర్యాల, 8, జూన్ (ప్రజాజ్యోతి ):రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 39వ డివిజన్‌లో వార్డు సభను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ హాజరుకాగా, పట్టణ సీఐ ప్రమోద్‌రావు, విద్యుత్ శాఖ ఏడీ వేణుగోపాల్, ఏఈ శ్రీనివాస్, ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్, వార్డు అధ్యక్షురాలు వైద్య సరిత, వార్డు ఆర్పీలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ మాట్లాడు తూ, ప్రజల భాగస్వామ్యంతోనే వార్డు సమగ్ర అభివృద్ధి సాధ్యమవు తుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్డులో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని కోరారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాల పరిరక్షణకు తోడ్పడవచ్చని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటి వాటిని సంరక్షిం చాలని పిలుపునిచ్చారు. వార్డులో తాగునీరు, విద్యుత్, రోడ్లు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం పట్టణ సీఐ ప్రమోద్‌రావు మాట్లాడుతూ, మహిళల భద్రత, యువత బాధ్యతల పై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను లేదా షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు వివరాలు పంచుకోవద్దని హెచ్చరించా రు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. యువత గంజాయి, మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండా లని, విద్య, ఉపాధి, క్రీడలపై దృష్టి సారించాలని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ట్రాఫిక్ నిబంధనలు తప్ప నిసరిగా పాటించాలని తెలిపారు. ప్రతి కాలనీ, ప్రతి ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నియంత్రణకు సహకరించవచ్చన్నారు. కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్, సీఐ ప్రమోద్‌రావు ల చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులు గడ్డం సమత, కర్నాల అనూ ష, సోమ ప్రశాంతి, సోమరాధలకు పంపిణీ చేశారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే డివిజన్‌లో విద్యుత్ సరఫరా మెరుగుదల కోసం సీతారామ కాలనీ బోర్డు సమీపంలో, బృందావన్ కాలనీ రోడ్ నెం.2లో, ఎల్‌కే నగర్ అశోక్ రోడ్డులోని పెద్దమ్మ గుడి వద్ద ఏర్పాటు చేయనున్న మూడు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్, విద్యుత్ శాఖ ఏడీ వేణుగోపాల్, ఏఈ శ్రీనివాస్‌లు ప్రారంభించా రు. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వల్ల విద్యుత్ లోడ్ సమస్యలు తగ్గి వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న వార్డు సభలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పలువురు వార్డు ప్రజలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువతతో పాటు అధిక సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గంజాయి మాదకద్రవ్యాల కోసం ప్రత్యేక తనిఖీలు

జైపూర్ జూన్ 8 ప్రజా జ్యోతిజైపూర్ మండలంలోని నర్వ, రసూల్‌పల్లి గ్రామాల్లో గంజాయి, మాదకద్రవ్యాల నివారణలో భాగంగా ప్రత్యేక తనిఖీల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జైపూర్ ఎస్సై భూమేష్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహకారంతో గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, టీ దుకాణాలు, అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా నిరోధించ డం, గంజాయి విక్రయాలు మరియు వినియోగాన్ని అరికట్టడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని ఎస్సై భూమేష్ పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా, వినియోగానికి పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని, ఇట ువంటి తనిఖీలు మండల వ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని ఎస్సై భూమేష్ తెలిపారు.



## ఈదులవాడలో 99 రోజుల ప్రజా పాలన గ్రామసభ

**అధికారులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం**



**ఆసిఫాబాద్, జూన్ 8 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని ఈదులవాడ గ్రామపంచాయతీలో సోమవారం 99 రోజుల ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిలుకూరి కళ్యాణి సతీష్ సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ మౌనిక, ఏపీఓ బుచ్చన్న, జీపీఓ చంద్రయ్య, వ్యవసాయ శాఖ ఏఈఓ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి సుమలత పాల్గొన్నారు. అధికారులు ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించి, ప్రజల నుంచి సూచనలు, వినతులు స్వీకరించారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని వారు పేర్కొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## బదిలీపై వెళ్ళిన ఎఇఓ కు ఘన సన్మానం



**జన్నారం,జూన్8(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని కవ్వాల్ క్లస్టర్ నుండి సింగరాయిపేట క్లస్టర్ కు బదిలీపై వెళ్తున్న ఏఈఓ సయ్యద్ అక్రముల్ల ఖాన్ ను కవ్వాల్ సర్పంచ్ సక్రూ నాయక్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షాకీర్ అలీ ఆధ్వర్యంలో కవ్వాల్ గ్రామ పంచాయతీ యందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ప్రతీ కార్యక్రమాన్ని రైతులకు చేరవేయడంలో,పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగులో రైతులను ప్రోత్సహించి రైతుల అభ్యున్నతికి పాటుపడటం జరిగిందని, రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం మరియు రైతుల సందేహాలను నివృత్తి చేయడంలో చాలా తోడ్పాటు అందించారని అన్నారు.గత తొమ్మిది సంవత్సరాలుగా ఇక్కడి రైతులకు ఏఈఓ గా అక్రముల్లా ఖాన్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విశ్వశ్రీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతి,వార్డు సభ్యులు పాల్గొన్నారు

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండండి

**డ్రైనేజీలలో చెత్త వేయవద్దు: వైస్ చైర్‌పర్సన్ అహ్మద్**



**ఆసిఫాబాద్ జూన్ 8 ప్రజా జ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండీ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో 2, 3, 4, 16, 17 వార్డుల ప్రత్యేక సభలు మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్‌పర్సన్ అహ్మద్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల చుట్టుపక్కల చెత్తచెదారం వేయవద్దని, ముఖ్యంగా డ్రైనేజీలలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు వేస్తే మురుగు నిలిచి దోమలు వ్యాప్తి చెందుతాయని హెచ్చరించారు. చైర్‌పర్సన్ ఆకాష్ మాట్లాడుతూ వార్డులలో ఏ సమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ల దృష్టికి తీసుకురావాలని, మున్సిపల్ యంత్రాంగం ద్వారా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలకృష్ణ, దూడల లక్ష్మి, మున్సిపల్ మేనేజర్ సర్వర్, ఏఈ కే లక్ష్మి రాజం, మున్సిపల్ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 8,జూన్ (ప్రజాజ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్‌లతో కలిసి ఆయన అర్జీదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన రాజు గౌడ్ తాను డిగ్రీ, పీజీడీసీఏ, డీఈడీ పూర్తి చేసి గతంలో కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. చెన్నూర్ మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన సైదల పద్మ తన ప్రజాపాలన వివరాలను దుగ్నేపల్లి గ్రామపంచాయతీ నుంచి చెన్నూర్ మున్సిపాలిటీకి మార్పు చేయాలని కోరారు. బెల్లంపల్లి మండలం బట్వాన్‌పల్లి గ్రామానికి చెందిన కదారి బీరయ్య గ్రామ శివారులో ఉన్న తన వ్యవసాయ భూమిలోకి గ్రామంలోని ఇళ్ల నుంచి మురుగునీరు చేరుతున్నందున సాగు చేయలేకపోతున్నానని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సుభాష్‌రోడ్‌కు చెందిన జె. శాంతయ్య తాను సింగరేణి ఉద్యోగం నుంచి పదవీ విరమణ పొందానని, కష్టార్జితంతో కొనుగోలు చేసిన ఇంటిని తన పెద్ద కుమారుడు ఆక్రమించుకున్నాడని, ప్రస్తుతం తనతో పాటు తన భార్య బాగోగులు కూడా కుమారులు పట్టించుకోవడం లేదని, ఈ విషయమై న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి జిల్లా ముత్తారం మండలానికి చెందిన బుర్ర లచ్చయ్య తన తండ్రి పేరిట జైపూర్ మండలం షెట్‌పల్లి గ్రామ శివారులో ఉన్న భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపిస్తూ సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. భీమారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అంగడి రాములు గతంలో 88 శాతం దివ్యాంగత్వం ఆధారంగా పింఛన్ పొందుతున్నానని, ప్రస్తుతం తక్కువ శాతం దివ్యాంగత్వం నిర్ధారణ కావడంతో పింఛన్ నిలిచిపోయిందని, తన ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పింఛన్ పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని హమాలీవాడ ప్రాంత వాసులు తమ ప్రాంతంలోని రైల్వే గేట్ వెనుక నివాస గృహాల మధ్య, రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న బార్ అండ్ రెస్టారెంట్‌పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ దాని ఏర్పాటును నిలిపివేయాలని కోరారు. పిడిఎస్‌యూ ప్రతినిధులు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు తమ ఫీజుల పట్టికలను నోటీసు బోర్డులపై తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చెన్నూర్ పట్టణంలోని పద్మనగర్‌కు చెందిన తన్నీరు ప్రమీల తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గూడెం రంగంపల్లిలో వైభవంగా బీరయ్య కల్యాణం

**-కనులపండువగా పట్నాల బోనాల జాతర**

**-భక్తుల కోలాహలం.. యాదవుల ప్రత్యేక పూజలు**



**గూడెం రంగంపల్లి, జూన్ 8(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని గూడెం రంగంపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ బీరయ్య స్వామి ఆలయ కొలుపుల ఉత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో బీరయ్య, కామారతి స్వాముల కల్యాణ వేడుకను కనులపండువగా నిర్వహించారు. అంతకు ముందు, గ్రామ పురవీధుల గుండా యాదవ కులస్తులు సాంప్రదాయబద్ధంగా నెత్తిన బోనాలను ఎత్తుకుని డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, స్వామివార్లకు బోనాలను ప్రత్యేకంగా సమర్పించారు.

**కనులపండువగా కల్యాణోత్సవం..**

ఆలయ అర్చకులు బీరయ్య-కామారతి స్వాముల కల్యాణాన్ని చూడముచ్చటగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కల్యాణ వేడుకను తిలకించి పులకించిపోయారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులతో 'పట్నాలు' వేసి ప్రత్యేక పూజలు, సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, యాదవ సంఘం నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# శ్రీరాంపూర్ సింగరేణి పాలిటెక్నిక్ విద్యార్థుల ఈసెట్‌లో అద్భుత ప్రతిభ

**తెలంగాణ--ఏపీ ఈసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో సత్తా చాటిన విద్యార్థులు**

**విద్యార్థులను అభినందించిన శ్రీరాంపూర్ జీఎం మునిగంటి**

**శ్రీనివాస్ మంచిర్యాల, 8,జూన్ ( ప్రజా జ్యోతి ):**మంచిర్యాల జిల్లాశ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఈసెట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో ఘన విజయాలు సాధించారు. వివిధ విభాగాల్లో ఉన్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులను మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి ప్రత్యేకంగా అభినందించారు.మూడేళ్ల పాలిటెక్నిక్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులు లాటరల్ ఎంట్రీ ద్వారా నేరుగా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశించేందుకు ఈసెట్ పరీక్ష కీలకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇటీవల విడుదలైన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఈసెట్ ఫలితాల్లో సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.మైనింగ్ విభాగంలో శ్రీపతి ఆధిత్య తెలంగాణ ఈసెట్‌లో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్ సాధించగా, అదే విభాగంలో ఆంధ్రప్రదేశ్ ఈసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌ను బొడ్డు మినీక్ష సాధించడం విశేషం.అలాగే 500 ర్యాంకులలోపు 80 మంది విద్యార్థులు, 1000 ర్యాంకులలోపు 70 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి కళాశాలకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. మెకానికల్, మైనింగ్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ విభాగాల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు.ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ విజయవంతమైన విద్యార్థులను మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈసెట్ ర్యాంకుల వివరాలతో కళాశాల యాజమాన్యం రూపొందించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలతో పోలిస్తే సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో నాణ్యమైన విద్య అందుతోందని ఈ ఫలితాలు రుజువు చేస్తున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్‌లో కూడా విద్యార్థులు మరింత ఉన్నత ర్యాంకులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సింగరేణి ఉద్యోగులకే కాకుండా ఈ ప్రాంత ప్రజలకు కూడా ఈ కళాశాల ఒక వరమని అ న్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అడ్మిషన్ల ప్రక్రియలో ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో సీట్లు పొంది తమ భవిష్యత్తును బలపరుచుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్. సత్యనారాయణ, ఎన్. అనిల్ కుమార్, రాజన్న, కుర్మ రాజేందర్, ఎన్. డినీల్ కుమార్తో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# మంచిర్యాలలో భారీ వర్షం.. ఎండల నుంచి ఉపశమనం

**మంచిర్యాల, జూన్ 8 (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షం పట్టణవాసులకు ఎండల నుంచి ఊరట కలిగించింది. గత కొన్ని రోజులుగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు వర్షం కురవడంతో ఆనందం వ్యక్తం చేశారు. మృగశిర కార్తె ప్రారంభమైన నేపథ్యంలో ప్రకృతి వరం లభించినట్లుగా ప్రజలు భావిస్తున్నారు.సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మేఘాలు కమ్ముకుని ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. కొద్దిసేపటికే వర్షం తీవ్రత పెరగడంతో పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. అకస్మాత్తుగా కురిసిన వర్షంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఆశ్రయం కోసం దుకాణాలు, భవనాల వద్దకు పరుగులు తీశారు. ఉద్యోగులు, విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయంలో వర్షం కురవడంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, ఎండల నుంచి ఉపశమనం లభించడంతో సంతోషం వ్యక్తం చేశారు.పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, గర్మిళ్ల ఓవర్‌బ్రిడ్జి, లక్ష్మీనగర్, లక్ష్మీ టాకీస్ పరిసర ప్రాంతాలతో పాటు పలు కాలనీల్లో వర్షపు నీరు రహదారులపై ప్రవహించింది. పలు చోట్ల కాలువలు పొంగిపొర్లగా, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. ప్రధాన రహదారులపై వాహనాలు నెమ్మదిగా కదలడంతో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.మరోవైపు రైతులు కూడా ఈ వర్షాన్ని స్వాగతించారు. ఖరీఫ్ సీజన్‌కు ముందు కురిసిన ఈ వర్షం భూమిలో తేమ శాతాన్ని



పెంచి వ్యవసాయ పనులకు అనుకూల పరిస్థితులు కల్పిస్తుందని అభిప్రాయపడుతున్నారు. వర్షపాతం కారణంగా వాతావరణంలో చల్లదనం నెలకొని, ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి.వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో రానున్న రెండు మూడు రోజుల పాటు జిల్లాలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వరుసగా వర్షాలు కురిస్తే గత కొన్ని వారాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న అధిక ఉష్ణోగ్రతలకు పూర్తిస్థాయిలో ఉపశమనం లభించే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కురిసిన వర్షంతో మంచిర్యాల పట్టణం చల్లబడగా, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సొంతింటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ పథకం

**ఇందిరమ్మ ఇళ్లతో గ్రామాల్లో కొత్త ఆశలు**



**ఆసిఫాబాద్ , జూన్ 8** ప్రజా జ్యోతి పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని సామెల సర్పంచ్ సంతోష్ తెలిపారు. వాంకిడి మండలంలోని సామెల గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సర్పంచ్ సంతోష్, ఉపసర్పంచ్ నాగభూషణం, గ్రామ పంచాయతీ కార్యదర్శి విలాస్, గురునులే వెంకటేష్ కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సామెల గ్రామానికి చెందిన వాడ్గురే లక్ష్మణ్ నిర్మిస్తున్న ఇంటి స్లాబ్ లెవల్ పనుల పురోగతిని పరిశీలించి, పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించే లక్ష్యం నెరవేరుతోందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాసిపేటలో ఘనంగా 'బడిబాట'

**-ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు**

**-సర్కారు బడిలోనే చేర్పించాలని పిలుపు**



**దండేపల్లి, జూన్ 8(ప్రజాజ్యోతి):** మండలానికి చెందిన కాసిపేట గ్రామంలో సోమవారం వెలగనూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 'బడిబాట' (ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ, పాఠశాల ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం గ్రామ శివారులోని చెరువు వద్దకు చేరుకుని, అక్కడ పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలతో వారు మాట్లాడారు. వెలుగనూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న అత్యాధునిక వసతులు, డిజిటల్ తరగతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో పాటు గతంలో సాధించిన ఉత్తమ ఫలితాలను వారికి వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని, పిల్లలందరినీ ఇక్కడికే పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు బి. రాజన్న, ఉపాధ్యాయులు రజిని, వేణుగోపాల్, ప్రవీణ్ గంగన్న, పద్మావతి, రమాదేవి, వీణ తదితరులు పాల్గొన్నారు.

# కండువాల మార్పుతో పూర్వవైభవం వరించేనా!



**మంచిర్యాలరూరల్ జూన్08(ప్రజాజ్యోతి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒకప్పుడు కీలక నాయకుడిగా,చెన్నూరు రాజకీయాల్లో బలమైన ప్రజా ప్రతినిధిగా గుర్తింపు పొందిన మాజీ మంత్రి బోడ జనార్దన్ రాజకీయ ప్రస్థానం ఇప్పుడు ఆయన సాధించిన విజయాల కంటే పార్టీ మార్పుల చుట్టూనే ఎక్కువగా చర్చకు వస్తోంది. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగిన ఆయన ప్రయాణం ప్రస్తుతం “సిద్ధాంతాల రాజకీయమా అవకాశాల రాజకీయమా?”అనే ప్రశ్నలకు కేంద్రబిందువుగా మారింది.1980వ దశకంలో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీతో బోడ జనార్దన్ రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది.పార్టీ ఆవిర్భావం తర్వాత చెన్నూరు నియోజకవర్గంలో టీడీపీకి బలమైన నాయకుడిగా ఎదిగిన ఆయన1985,1989, 1994,1999 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా విజయం సాధించి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో టీడీపీకి కీలక నేతగా నిలిచిన ఆయన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు.1994 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బోడ జనార్దన్‌కు మంత్రివర్గంలో చోటు దక్కింది.ఎన్టీఆర్ హయాంలో ఆయన కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఆసమయంలో జిల్లాలోనే కాకుండా రాష్ట్ర రాజకీయా ల్లోనూ ప్రభావవంతమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. అనంతరం 1995లో జరిగిన రాజకీయ పరిణామాలతో చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా టీడీపీలో కీలక నేతగా కొనసాగారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పా టు తర్వాత రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు తెలంగాణలో బలమైన శక్తిగా ఉన్న తెలుగుదేశం పార్టీ క్రమంగా బలహీనపడింది.దీంతో పలువురు సీనియర్ నేతలు కొత్త రాజకీయ ఆశ్రయాల కోసం ప్రయత్నించినట్లుగానే బోడ జనార్దన్ కూడా తన రాజకీయ భవిష్యత్తుపై కొత్త లెక్కలు వేసుకోవాల్సి వచ్చింది.టీడీపీ కష్టకాలంలో కొంతకాలం పార్టీకి అండగా నిలిచిన ఆయన చివరకు 2019లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు.తెలంగాణలో బీజేపీ వేగంగా ఎదుగుతున్న సమయంలో తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.ఒకప్పుడు ఎన్టీఆర్ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లిన నాయకుడు కమలం కండువా కప్పుకోవడం వెనుక రాజకీయ మనుగడే ప్రధాన కారణమనే వ్యాఖ్యలు అప్పట్లో గుసగుసలు వినిపించాయి.బీజేపీలో చేరిన తర్వాత కూడా బోడ జనార్దన్‌కు ఆశించిన రాజకీయ ప్రాధాన్యం లభించలేదనే అభిప్రాయం వ్యక్తమైంది.దీంతో కొంతకాలానికే ఆయన కాంగ్రెస్ పార్టీ వైపు అడుగులు వేశారు.2022 ప్రాంతంలో కాంగ్రెస్‌లో చేరిన ఆయన 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శించిన నాయకుడు అదే పార్టీలో చేరడం రాజకీయ ప్రత్యర్థులకు విమర్శలకు అవకాశం కల్పించింది. అనంతరం కాంగ్రెస్‌తోనూ ఆయన సంబంధాలు సాఫీగా కొనసాగలేదనే ప్రచారం రాజకీయ వర్గాల్లో సాగింది.అనంతరం బిఆర్ఎస్ పార్టీలో చేరి కొంతకాలం కొనసాగారు.ఈమధ్య కాలంలోనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.కల్వకుంట్ల కవిత స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సేన తీర్థం పుచ్చుకున్నారు.రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం బోడ జనార్దన్ రాజకీయ ప్రస్థానం తెలంగాణలో మారుతున్న రాజకీయ ధోరణులకు అద్దం పడుతోంది.ఒకప్పుడు సిద్ధాంతాలు,పార్టీ విధేయతలకు ప్రాధాన్యం ఇచ్చిన నాయకులు ఇప్పుడు రాజకీయ మనుగడ,అవకాశాలు అధికార సమీకరణాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు బలపడుతున్నాయి.టీడీపీతో ఎదిగి,బీజేపీలో అవకాశాలు వెతికి,అనంతరం కాంగ్రెస్‌లో చేరిన ఆయన ప్రయాణం కూడా అదే కోవలోకి వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.నాలుగు సార్లు ఎమ్మెల్యేగా,ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసిన బోడ జనార్దన్‌కు ప్రత్యేక రాజకీయ చరిత్ర ఉన్నప్పటికీ,ఇటీవలి కాలంలో ఆయన రాజకీయ ప్రయాణం సాధించిన పదవుల కంటే మార్చిన పార్టీల ద్వారానే ఎక్కువగా గుర్తింపు పొందుతోంది.ఒకప్పుడు పార్టీ విధేయతకు ప్రతీకగా నిలిచిన నాయకుడు వరుసగా మూడు ప్రధాన పార్టీల్లో కనిపించడం రాజకీయ వర్గాల్లో అనేక ప్రశ్నలకు దారితీస్తోంది.సైకిల్ గుర్తుతో రాజకీయంగా ఎదిగిన బోడ జనార్దన్ కమలం నీడలో కొత్త అవకాశాలు వెతికారు.ఆ తర్వాత హస్తం వైపు అడుగులు వేశారు.కానీ ఈమార్పులు ఆయన రాజకీయ ప్రభావాన్ని పెంచాయా?లేక సిద్ధాంత రాజకీయాలపై మరిన్ని సందేహాలకు కారణమయ్యాయా?అనే ప్రశ్నకు సమాధానం మాత్రం ఇప్పటికీ రాజకీయ వర్గాల్లో చర్చగానే మిగిలిపోయింది.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి



జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 8 ,( ప్రజాజ్యోతి )** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పం దించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండిం గ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాస్పోర్ట్ పోయింది

**ఖానాపూర్ జూన్ 8 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ వీధికి చెందిన శివరాత్రి సాయన్న తండ్రి బక్కన్న కు చెందిన పాస్పోర్ట్ నెంబర్ ూ358152 గల పాస్పోర్టు ఇంటి నెంబర21-121/2లో మార్చ్ 15 తమ ఇల్లుమార్చే క్రమంలో పోయిందని బాధితుడు ప్రకటనలో తెలిపారు. పాస్పోర్టు దొరికినట్లైతే తమకు అందజేయాలని ప్రకటనలో కోరుతున్నారు నీ మీదకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు

## సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

**-ఎంపిడివో రమేష్**



**బోథ్, జూన్ 8 (ప్రజా జ్యోతి)** గ్రామాల సమస్యల పరిష్కారానికి గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపీడీవో ఎల్ రమేష్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పట్నాపూర్ సర్పంచ్ పంద్రం సుగుణ అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవాల్లో భాగంగా ఎంపిడివో రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం వివిధ శాఖల పనితీరు పురోగతిని తెలుసుకొని రాబోవు ప్రభుత్వ కార్యక్రమాలు వాటి అమలు నూతన పెన్షన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఉపాధిహామీ వ్యవసాయం, విద్యుత్, విద్య, ఆరోగ్యం ఇందిరా క్రాంతి రెవిన్యూ తదితర గ్రామ సమస్యల గురించి చర్చించి వాటి పరిష్కార మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ ఉపసర్పంచ్ ఆత్రం మోహన్ ఏఈవో రామ్ సిసి భాస్కర్ డాక్టర్ ప్రియాంక పిఎస్ హెడమాస్టర్ నానులాల్ ఇంచార్జి సెక్రటరీ బాపూరావు ఆయా శాఖల అధికారులు గ్రామప్రజలు పాల్గొన్నారు.ద

## ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలుపై అవగాహన కార్యక్రమం





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 8 ,( ప్రజా జ్యోతి).** జిల్లాలోని అన్ని గ్రామ పంచా యతీలు, మున్సిపాలి టీల్లో ‘ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026’ కచ్చితంగా అమలు చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి, పంచా యతీ రాజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణ విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ప్రతి ఒక్కరూ అమలు చేయాలని వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తూ ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తొలకరి చిరుజల్లులకు పంట పొలాల్లో కనువిందు చేస్తున్న ఆరుద్ర పురుగులు




ఖానాపూర్ జూన్ 8(ప్రజా జ్యోతి) అత్యంత వేసవి అట్టుడికి ప్రకృతి వాతావరణంలో మార్పులు జరిగి మీరుగు ఆరుద్ర కార్తె ప్రవేశించ గానే చిరు జల్లులు పడి అందమైన ఎర్రటి పురుగును పంట చేలలో మెరిసి కనువిందు చేస్తున్నాయి నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గంలో పలు అటవీక ప్రాంతాల్లో చిరుజల్లులు కురడం తో బీడు వారిన నేలల్లో మట్టిలో నుంచి పంట చేలల్లో ఆకుల పైన ఆరుద్ర పురుగులు ఎర్రగా మెరుస్తూ ప్రత్యేక ఆకర్షణగా కనిపించి రైతులను కనువిందు చేస్తున్నాయి అయితే రైతుకు నేస్తంగా ఉండే ఈ పురుగులు పంటలను పాడు చేసే హానికరమైన కీటకాలను వాటి గుడ్లను సైతం నాశనంచేసి పంటకు మేలు చేస్తాయని అంటుంటారు ఎలాంటి రసాయనాలు లేకుండానే శత్రు పురుగులను ఇవి అంతం చేస్తాయి తొలకరి చినుకులు పడగానే ఈ ఆరుద్ర పురుగులు కనిపించడంతో చిన్న పెద్ద వయస్సు తారతమ్యం లేకుండా వీటిని పంట చేల్లోని ఆకులపై ఇసుక నేలపై బీడువారినినే లలపై అవి తిరగడం చూసి ఆనందంతో పరవశించారు

## ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ దుర్మరణం





సిరికొండ, జూన్ 8: (ప్రజా జ్యోతి)ట్రాక్టర్ నియంత్రణ కోల్పోయి బోల్తా పడిన ఘటన లో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన అదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ మండలం ఫకీర్ నాయక్ తండాకు చెందిన జాదవ్ జ్ఞానేశ్వర్ (40) అనేవ్యక్తి ట్రాక్టర్ నడుపుతూ వెళ్తుండగా ఒక్క సారిగా ఆవాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడి తీవ్ర గాయాలు కావడంతో జ్ఞానేశ్వర్ ఘటనా స్థలంలోనే (స్పాట్‌లోనే) ప్రాణాలు కో ల్పోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని వెలికి తీసి పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. సిరికొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఫకీర్ నాయక్ తండాకు చెందిన జ్ఞానేశ్వర్ హఠాన్మరణంతో తండాలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. జ్ఞానే శ్వర్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఆయురారోగ్య ప్రదాతా హనుమంతుడు వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ వెల్లడి



ఖానాపూర్ లో ఘనంగా పంచముఖ హనుమాన్ సప్త మహోత్సవం



ఖానాపూర్ జూన్ 8 (ప్రజా జ్యోతి ) మానవాళిలో ఆయురారోగ్య ప్రదాత కలియుగ దైవం హనుమంతుడేనని వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ అన్నారు ఉత్తరవాహిని గౌతమి నది తీరం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తా లో గల సంకట మోచన పంచముఖి హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి జన్మ నక్షత్రం పూర్వభద్ర నక్షత్రం సందర్భంగా సోమవారం పంచముఖ ఆంజనేయ స్వామి సప్తమ మాసోత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు గణపతి పూజ 9:30 గంటలకు పంచామృత అభిషేకము అనంతరం విశేష అష్టోత్తర శతనామ అర్చన కార్యక్రమం తో పాటు హనుమాన్ చాలీసా పారాయణం ఆలయ అర్చకులు తిరునగరి నందకిషోర ఆచార్య ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల నిర్వహించారు అనంతరం 10 గంటలకు ఆంజనేయ స్వామి విశేష హోమ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి రమ వెంకటేశ్వర్లు తోట హనుమంతు గోదావరి ఎల్ల రాజేశ్వర్ లక్ష్మి లతోపాటు సీనియర్ పాత్రికేయులు మాత్రరాజం దేవేందర్ అన్నపూర్ణమంత్రరాజాం కృష్ణార్జున్ దీపిక లతోపాటు పలు జంటలతో హోమ కార్యక్రమం వేద పండితులు సందీప్ శర్మ, అర్చకులు నందకిషోరచార్య ఆధ్వర్యంలో అత్యంత సాంప్రదాయ సిద్ధంగా జరిగింది ఇందులో నవగ్రహ గణపతి పూర్వాషాడ నక్షత్ర మన్యు హోమాలను నిర్వహించారు 11:30 గంటలకు నైవేద్యం హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ తో పాటు మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాదం అన్నదాత కీసర రామచందర్ చందు స్వర్ణకార సంఘ నాయకులు ఖానాపూర్ లయన్స్ క్లబ్ కోశాధికారి ఆధ్వర్యంలో జరిగింది గత ఏడు మాసాల క్రితం ప్రతిష్ఠించిన పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఆలయ కమిటీ, పండితుల తీర్మానించిన మేరకు ప్రతి నెల మాస ఉత్సవాలు నిర్వహిస్తు వస్తుందని ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కాగా ఈ యజ్ఞంలో పాల్గొన్న దంపతులతో పాటు భక్తులకు అష్టైశ్వర్యాలు కలిగి అష్ట దరిద్రాల తొలగి ఆయురారోగ్యాలు కలుగుతాయని సందీప్ శర్మ తెలిపారు హోమానంతరం క్షేత్ర పాలకులకు బలి కల్పించి, పూర్ణాహుతితో హోమం పూర్తి చేస్తామన్నారు గ్రామ సంరక్షణ గ్రామ సౌభాగ్యాలు పాడిపంటలు సమృద్ధిగా పండేందుకు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా పంచముఖ హోమాలు దోహదపడతాయన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి తుమ్మనపల్లి లక్ష్మణ్ భవాని రాజేశ్వర్ సింగు లక్ష్మీనారాయణ బాల సంకుల రాజేందర్ మాజీ హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ తో పాటు వందలాదిమంది భక్తులు పాల్గొని పంచముఖ ఆంజనేయ తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులయ్యారు

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 8 ,( ప్రజాజ్యోతి ).నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వ కంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగు తుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి





## కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 8 ,(ప్రజాజ్యోతి).**వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సోమవారం సాయంత్రం సారంగాపూర్ మండల కేంద్రం, యాకర్ పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, ఇంకా పూర్తి చేయాల్సిన కొనుగోలు ఎంత ఉందో అడిగారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన ఇతర ప్రాంతాల నుంచి హమాలీలను అదనంగా సమకూర్చుకొని ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. స్థానిక రైతులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలుపై ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, మిగిలిన ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ తక్షణమే పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం ఖానాపూర్ మండల కేంద్రం, మస్కాపూర్ గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మొత్తం కొనుగోలు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ తనిఖీలలో కలెక్టర్ కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్ తహసిల్దార్లు విజయ కాంతారావు, సుజాత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డీఏపీ అధిక ధరలకు విక్రయం

### – డీలర్ లైసెన్స్ సస్పెండ్

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 8 ,( ప్రజాజ్యోతి ).** రైతుల అవసరాల ను ఆసరాగా చేసుకుని ఎరువులను అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు. భైంసా పట్టణంలో డీఏపీ ఎరువులను నిర్ణీత ధర కంటే ఎక్కువకు విక్రయించిన ఘటనపై వ్యవసాయ శాఖ అధికారుల నివేదిక ఆధారంగా సంబంధిత డీలర్ లైసెన్సును సస్పెండ్ చేసినట్లు ఆయన సోమవారం వెల్లడించారు.వానాకాలం సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారులు డీఏపీ ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో తనిఖీలు నిర్వహించామని చెప్పారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో సంబంధిత డీలర్‌పై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన మరో నలుగురు ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి తాఖీదులు ఇచ్చినట్లు వెల్లడించారు. రైతుల నుంచి అధిక ధరలు వసూలు చేయడం, ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించడం, నకిలీ విత్తనాల విక్రయం, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు జరపడం వంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని ఎరువుల దుకాణాలు, విత్తన విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, ఎవరైనా అధిక ధరలకు విక్రయించినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ఎరువులు, విత్తనాల సరఫరాలో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## అగ్నివీర్ లో ఉద్యోగం సాధించిన యువకునికి సన్మానం



**సారంగాపూర్, జూన్ 08,ప్రజా జ్యోతి** బైంసా మండల్ బడ్గాం గ్రామంలో అగ్నివీర్ లో ఉద్యోగం సాధించిన బోస్లే విశాల్ o/శీ బోస్లే చంద్రకాంత్‌ను సన్మానించి అభినందనలు తెలిపిన ముధోల్ నియోజకవర్గ యువ నాయకులు బాజీరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆగ్నివీర్ లో అనేక మంది యువకులు ఉద్యోగం సంపాదించి ముందుకు వెళున్నారని, అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ మెంబర్ వసంతరావు పటేల్,యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోనాలలో గ్రామసభ నిర్వహణ



**సోనాల, జూన్ 08 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ యాల్ల బిందుజ సుధీర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ప్రత్యేక అధికారి ప్రేమ్ నివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సోనాల బస్టాండ్ ఆవరణలో మూత్రశాలలు లేక మహిళా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని, ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ప్రేమ్ నివాస్, మండల కన్వీనర్ గాజుల పోతన్న, డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి, నాయకులు సోమన్న, భోజన్న, భీమ్రావ్, సుదర్శన్, హరీష్, రమేష్ మరియు వార్డ్ సభ్యులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ గుర్రై మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ



**సారంగాపూర్, జూన్ 08,ప్రజా జ్యోతి** పెంబి మండలం కొరకంటి తండా గ్రామంలో గత వారం రోజుల కిందట ఐరన్ ఫ్యాన్ కరెంట్ షాక్ తో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కొడుకులు మృతి చెందిన తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులకు పరామర్శచించన యస్ టీ యూనియన్ నిర్మల్ జిల్లా ప్రెసిడెంట్ రామారావు రాథోడ్, ఆయన వెంటయస్ టీ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, యూత్ ప్రెసిడెంట్ ధన్‌రాజ్, పెంబీ మండల తాజా మాజీ జడ్పీటీసీ జానుబాయి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# "ముగిసిన ఆర్జీయూకేటీ (బాసర, మహబూబ్‌నగర్) మొదటి విడత యూజీ అడ్మిషన్ల ప్రక్రియ





**బాసర జూన్ 8 (ప్రజాజ్యోతి)**ంరాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) బాసర మరియు మహబూబ్‌నగర్ క్యాంపస్‌లకు సంబంధించి 2026–27 విద్యా సంవత్సర ఆరేళ్ల సమీకృత బీటెక్ కోర్సుల మొదటి విడత ప్రవేశాల ప్రక్రియ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. తెలంగాణ నలుమూలల నుండి తరలివచ్చిన గ్రామీణ, పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో క్యాంపస్ సందడిగా మారగా, ఈ నెల 5, 6, 8 తేదీలలో బాసర క్యాంపస్‌లోని సాక్ (రాూజ) బిల్డింగ్ ఆడిటోరియంలో రెండు క్యాంపస్‌లకు కలిపి ఉమ్మడిగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ విద్యార్థులను అభినందిస్తూ, పదో తరగతిలో చూపిన ప్రతిభను రాబోయే ఆరేళ్లలోనూ కొనసాగించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ గ్రామీణ విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ విద్యా ఫలాలు దక్కాలని వెన్నుదట్టి ప్రోత్సహిస్తుందని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు; ఓఎస్డీ ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్ మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యను, బంగారు భవిష్యత్తును అందించడానికి విశ్వవిద్యాలయం అహర్నిశలూ కృషి చేస్తుందని భరోసా ఇస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. కౌన్సిలింగ్ అవగాహన సదస్సులో నాగర్ కర్నూల్ కు చెందిన ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మాట్లాడుతూ తమ స్కూల్ నుండి వచ్చి ఇక్కడ చదివిన ఐదుగురు విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడటం చూసే ఈ ఏడాది తన కుమార్తెను ఇక్కడ చేర్పించానని ఆనందం వ్యక్తం చేశాడు, 2015 బ్యాచ్ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం టి.సి.ఎస్. ఉద్యోగి అయిన మల్లేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల పాలిట కల్పవృక్షమైన ట్రిబుల్ ఐటీ క్యాంపస్ ని చూస్తే ఆత్మీయత కలుగుతుందని, గతంతో పోలిస్తే ప్రస్తుత ట్రిబుల్ ఐటీ వాతావరణం, స్థితిగతులు, వసతులు చాలా రెట్లు మెరుగయ్యాయని హర్షం వ్యక్తం చేశాడు. అదే స్ఫూర్తితోనే నేడు తన అన్న కూతురిని ఇక్కడ చేర్పించడానికి వచ్చానని అన్నాడు. ట్రిబుల్ ఐటీ లో అడ్మిషన్ కోసం వచ్చినటువంటి విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఆర్జియు కె టి ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఏబీ–1 (–1) బిల్డింగ్‌లోని అడ్మిషన్ కౌన్సిలింగ్ సెంటర్‌లో అధికారుల పర్యవేక్షణలో ధ్రువపత్రాల పరిశీలన అత్యంత పారదర్శకంగా జరిగి ప్రవేశాలు విజయవంతంగా ఖరారయ్యాయని రాబోయే విద్యా సంవత్సరానికి సరికొత్త విద్యాసుమాలను వికసింపజేయడానికి క్యాంపస్ సర్వసన్నద్ధంగా ఉందని విశ్వవిద్యాలయ అధికారులు అధికారికంగా వెల్లడించారు. మొదటి విడత విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓ ఎస్ డి ప్రొఫెసర్‌ఈ. మురళీధర్శన్ అడ్మిషన్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి అయినందుకు సహకరించిన బోధన, బోధనేతర సిబ్బందిని, ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో అందరూ పనిచేయాలని అన్నారు. ఈనెల 11వ తేదీన గ్లోబల్ అడ్మిషన్ల కోసం కౌన్సెలింగ్ నిర్వహించబడుతుందని, ఇప్పటికే దానికి ఎంపికైనటువంటి విద్యార్థుల వివరాలను వెబ్సైట్లో ఉంచామని అన్నారు. మరో పది రోజులలో రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ జరుగుతుందని దానికి సంబంధించిన వివరాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆర్జీయూకేటీ బాసర వెబ్సైట్లో ఎప్పటికప్పుడు సందర్శించి తెలుసుకోవచ్చని చెప్పారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 11వార్డు లో గ్రామసభ ఇందిరమ్మ చీరల పంపిణీ

ఖానాపూర్ జూన్ 8 (ప్రజాజ్యోతి ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనుభాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో ని 11వ వార్డులో సోమవారం గ్రామసభ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం స్థానిక పిఆర్టియు భవన్లో జరిగింది జరిగింది నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ 11వ వార్డు కౌన్సిలర్ రాజుర సత్యం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ సుందర్ సింగ్ తో పాటు వార్డు అధికారులు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన కౌన్సిలర్ రాజురా సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 11వ వార్డు రాజీవ్ కాలనీలో వార్డు సభ కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రభుత్వంలో ప్రజల కోసం ప్రజలకు ఉన్న సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ప్రతి వార్డులో వార్డు సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నా మన్నారు మున్సిపాలిటీ కార్యాలయానికి సంబంధించిన ఎటువంటి సమస్యనైనా వార్డు సభలో తెలియజేయాలని కోరారు అధికారులు వెంటనే సమస్యలను



పరిష్కరిస్తారని అన్నారు అనంతరం వార్డులోని గ్రూప్ మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గౌర్రె గంగాధర్ నాయకులు జమాల్ ఎంసి గంగాధర్ వార్డు ఆఫీసర్ రామకృష్ణ మున్సిపాలిటీ అధికారులు ధీరజ్ టిపిఓ ఆశిష్ వెంకన్న చేతన్ అంగన్వాడి టీచర్ విజయ మెప్మా ఆర్పి రామలక్ష్మి, సునీత కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఐటిఐ,ఏటీసీ లలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

:ప్రిన్సిపాల్ వై. రమేష్



**జన్నారం,జూన్8(ప్రజాజ్యోతి)** ఐటిఐ, ఏటీసీ సెంటర్లలో వివిధ ట్రేడ్ కోర్సులలో చేరేందుకు అర్హులైన విద్యార్థులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని జన్నారం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ వై.రమేష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2026 ఆగస్టు సెషన్ కు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోపు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఖాళీగా ఉన్న సీట్లలో ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు వెంటనే వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం కళాశాల పని వేళల్లో నేరుగా ఐటిఐ కార్యాలయాన్ని సంప్రదించ వచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

## సమయస్ఫూర్తి చాటిన 108 సిబ్బంది అంబులెన్స్ లోనే ప్రసవం



**నేరడిగొండ, జూన్ 08 (ప్రజాజ్యోతి):** మండలంలోని బొందిడి గ్రామానికి చెందిన యశ్వంత్ రావు భార్య మారుబాయి (26) అనే గర్భిణికి సోమవారం 108 అంబులెన్స్‌లో సుఖ ప్రసవమైంది. మారుబాయికి ప్రసవ వేదనలు ఎక్కువవడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. దీంతో నెరడిగొండకు చెందిన 108 వాహనం (నెంబర్: 5669) వెంటనే అక్కడికి చేరుకుని, బాధితురాలిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే నొప్పులు తీవ్రమయ్యాయి. పరిస్థితిని గమనించిన 108 ఈఎంటీ సంతోష్, పైలట్ మహేష్‌లు అంబులెన్స్‌ను పక్కకు నిలిపి, సమయస్ఫూర్తితో ప్రసవం చేశారు. మారుబాయి ఆరోగ్యకరమైన ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నారని ఈఎంటీ సంతోష్ తెలిపారు. సకాలంలో స్పందించి ప్రసవం చేసిన 108 సిబ్బంది సంతోష్, మహేష్‌లను గ్రామానికి చెందిన పలువురు మరియు కుటుంబ సభ్యులు అభినందించారు. అనంతరం తల్లి, బిడ్డను తదుపరి చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన యువకుడు...



**సోనాల, జూన్ 08 ( ప్రజాజ్యోతి):** సోనాల మండల కేంద్రానికి చెందిన ఈర్ల లక్ష్మణ్ తన జన్మదినం సందర్భంగా ఎలాంటి హంగు ఆర్భాటాలకు వెళ్లకుండా రిమ్స్ లో రక్తదానం చేసి అందరికీ ఆదర్శం అయ్యాడు. యువత ఇలా మంచి ఆలోచనలతో సన్మార్గంలో వెళ్లడంతో పలువురు అభినందనలు తెలిపారు. లక్ష్మణ్ మాట్లాడుతూ అత్యవసరం సమయంలో రక్తదానం చేయడంతో ప్రాణాలను నిలబెట్టినవారిమి అవుతాము అని అన్నారు.

## అంబులెన్సులో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం మగబిడ్డకు జన్మ



**సారంగాపూర్, జూన్ 08,ప్రజా జ్యోతి** పెండల్ ల్దరి గ్రామానికి చెందిన 28 ఏళ్ల పెందూర్ దీపకు అంబులెన్సులో ప్రసవం జరిగింది. ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఉదయం ప్రసవ వేదనలు తీవ్రంగా రావడంతో దీప భర్త, కుటుంబ సభ్యులు అత్యవసర వైద్య సేవలను ఆశ్రయించారు. ఆమెను అంబులెన్సులో ఆసుపత్రికి తరలిస్తుండగా, చించోలి (బి) సమీపంలో ప్రసవ వేదనలు మరింత పెరిగాయి.వైద్యుల సూచనల మేరకు, అంబులెన్సు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి మార్గమధ్యంలోనే ప్రసవం నిర్వహించారు. దీపకు మగబిడ్డ జన్మించడంతో ఆమె ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది.దీపకు ఇది మూడవ ప్రసవం కాగా, గతంలో ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. తల్లి మరియు బిడ్డను మాతా శిశు ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రి వైద్యులు అత్యవసర పరిస్థితిలో సమయస్ఫూర్తితో వ్యవహరించిన అంబులెన్సు సేవలను అభినందించారు.

## పలకరించిన తొలకరి జల్లు

పులక రించిన రైతు



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 8 (ప్రజా జ్యోతి)** మృగశిర కార్తె సందర్భంగా ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం వర్షం కురిసింది. తొలకరి జల్లు ఆదిలోనే పల కరించింది. దీంతో రైతు పుల కరిం చిపోయాడు. తొలకరి జ ల్లు కురవడంతో రైతులు ఆనందోత్సాహాలతో మురిసిపోయారు. తొలకరి జల్లు కురవడం వల్ల ఇక ఖరీఫ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఇంతకాలం వ్యవసాయ భూములను చదను చేసుకొని విత్తనాలు విత్త డానికి సిద్ధమైన తరుణంలో తొలకరి జల్లు పలకరించడం తో రైతు ఒక్కసారిగా మురిసి పోయి విత్తనాలు విత్తెందుకు సిద్ధమయ్యాడు. ఇక ఖరీఫ్ సాగు కు సర్వం సిద్ధం చేసు కుంటున్నారు.ఇక రైతు విత్తనాల కోసం పరుగులెత్తడం ప్రారంభించాడు. తొలకరి జల్లు కురవడంతో వాతావరణం కూడా ఒక్కసారిగా చల్లబ డిపోయింది భానుడు భగభగ మంటూ ఇంతకాలం తన ప్రతాపాన్ని చూపి ప్రజలను ముప్పు తిప్పలు పెట్టిన నేపథ్యంలో ఒక్కసారిగా కురిసిన తొలకరి జల్లు వల్ల వాతావర ణమంతా చల్ల బడిపోయింది. మృగశిర కార్తెను సోమవారం రైతులు ఘణంగా జరుపుకున్నారు. మృగశిర కార్తె సోమవారం రావడం వల్ల ప్రజలు, ముఖ్యంగా రైతులు పెద్ద ఎత్తున ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, పంటలు బాగా పండాలని ఆభగవంతుని కోరుకున్నారు.

**సిరికొండలో తడిచిన జొన్నలు**

సోమవారం కురిసిన వర్షం వల్ల సిరికొండ మండల కేంద్రంలో రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవలే కొనుగోలు చేసిన జొన్నలన్నీ తడిసి ముద్దయ్యాయి. నీటిలో మునిగాయి. తూకం చేసినిలువచేసిన జొన్న సంచులన్నీ నీళ్లలో తడిసిపోయాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మరికొందరు రైతుల జొన్నలు తూకం కాకముందే వర్షానికి తడిచిపోయాయి. సి రికొండలో జొన్నలు నిలువ చేసుకోవడానికి ఎలాంటి షె ల్టర్లు కానీ లేవు, ఓపెన్ ప్లేస్ లో పారీలు కప్పి నిలువ చేశా రు. అయినప్పటికీ కింది నుంచి వర్షం నీళ్లు నిండిపోవడం వల్ల జొన్నలన్నీ తడిచి పోయాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**సారంగాపూర్, జూన్ 08,ప్రజా జ్యోతి** మండలంలోని యాకర్ పల్లీ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, నిల్వలు, రవాణా వ్యవస్థను సమగ్రంగా పరిశీలించారు. ఇప్పటివరకు లారీలు ఎన్ని వెళ్ళాయి? ఏ మిల్లులకు పంపిస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కాంటా పూర్తయిందని, మిగిలి ఉన్న ధాన్యం కాంటా పనులను వేగవంతం చేయాలని తెలిపారు.

## బాధితుల పక్షాన పోలీసు యంత్రాంగం పనిచేయాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సమస్యల పరిష్కారానికి ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశాలు

పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వాహణ

జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 8 (ప్రజా జ్యోతి)** బాధితుల పక్షాన ఉంటూ వారి సమస్యలను త్వరితగ తిన పరిష్కరిస్తూ పోలీసు ప ట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా విధుల నిర్వహణ చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల విభాగం ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీకి నేరుగా జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు వచ్చి తమ స మస్యలను తెలియజేశారు. సమస్యలను విన్న వెంటనే జి ల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆ దేశాలిచ్చి బాధితుల సమస్య లను పరిష్కరించాలని సూ చించారు. ఫిర్యాదు దారుల సమస్యలలో కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, కేసుల పురోగతులు, భూ సమస్యలలో మోసాలు లాంటి వాటిపై ఫిర్యాదులను సమర్పించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో 28 ఫిర్యాదులను ప్రజలు తెలియజేయడం జరిగిందని తె లిపారు. ముఖ్యంగా అసాం ఘిక కార్యకలాపాలపై ఉన్న సమాచారాన్ని తెలియజేయ డానికి వాట్సప్ ద్వారా 8712 659973 నెంబర్కి మెసేజ్ రూపంలో తెలియజేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సమాచారం నేరుగా తన ద్వారా నిర్వహించ బడుతుందని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బ డతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధి కారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అశోక్ రాజుకు ఘన సన్మానం



**ఆసిఫాబాద్ జూన్ 8: ప్రజా జ్యోతి** భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ రాజు మహుల్కర్కు సోమవారం జేత్వాన్ బుద్ధ విహార్లో ఘన సన్మానం నిర్వహించారు. ఇటీవల లూసియానా అమెరికన్ రీసెర్చ్ యూనివర్సిటీ, పుణే నుంచి డాక్టరేట్ అందుకోవడంతో పాటు ఆయన జన్మదినం సందర్భంగా మండల మైనారిటీ సోదరులు, రాజూరా బీఎస్పీ అధ్యక్షుడు సురేష్ మెస్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సామాజిక సేవ, బౌద్ధ ధర్మ ప్రచారంలో ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం నాయకులు, బౌద్ధ సమాజ ప్రతినిధులు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి కాంగ్రెస్ పార్టీ కార్యా ల యాన్ని ప్రారంభించిన నిర్మ ల్ డిసిసి అధ్యక్షుడు ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తాం వెడ్మ బొజ్జు పటేల్



**ఇంద్రవెల్లి, జూన్ 8, (ప్రజా జ్యోతి)**ఇంద్రవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సోమ వారం నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభిం చారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి,టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా నూతన మండల, పట్టణ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తలకు పార్టీ, ప్రభు త్వం అండగా నిలుస్తుందని అన్నారు. బిఎల్ఏ ట్రెనింగ్ కు బిఎల్ఎలు ప్రతి ఒక్కరు హాజరు కావాలని, దేశంలో ఇంధన కొరత వల్ల ఇంధన ఆదా చేయడంలో భాగంగానే నేను కూడా ద్విచక్ర వాహనం పైన పర్యటిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమా లను, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్ర జల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయ కులు సోమసే నాగోరావ్, పా ర్టీకి చేసిన సేవలు గుర్తు చేశారు. పార్టీలో కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జహీర్, పట్టణ అధ్యక్షు లు జితేందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ ముఖ దే ఉత్తమ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యూ వెల్మల్ గ్రామం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ



**సోన్, జూన్ 08(ప్రజా జ్యోతి):**మండలంలోని న్యూ వెల్మల్ గ్రామం లో సోమవారం రోజున ప్రజా పాలనలో భాగంగా న్యూ వెల్మల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాచకొండ సాగర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలేటి మహేష్ రెడ్డి సహకారంతో గ్రామానికి 77 లక్షల రూపాయలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రావడం జరిగిందని, ఈ నిధులను పలు అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడం జరుగుతుందని గ్రామ సభ ద్వారా గ్రామంలో గుర్తించిన పలు సమస్యలకు పరిష్కారం చేసే దిశగా పనులు చేపడతామని మాట్లాడడం జరిగింది.ఏ పి వో రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అనేక పథకాలు ఉన్నాయి.వాటిని రైతులు వినియోగించుకొని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా అగ్ని వీర్ ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన దినేష్, అశ్వంత్ లకు గ్రామసభలో సన్మానించడం జరిగింది. గ్రామంలోని యువత మంచి నడవడికతో భవిష్యత్తులను నిర్మించుకోవాలని, తల్లిదండ్రులకు గ్రామానికి కీర్తిచ్చే విధంగా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ బాలయి దేవన్న, వార్డు సభ్యులు , వీడిసి సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వద్దనుకుంది.. బీఆర్ఎస్ చేర్చుకుంది...



**సోనాల, జూన్ 08 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత 3 నెలల క్రితమే బత్తుల రమేష్ అనే వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం జరిగిందని, అయినా కాంగ్రెస్ పార్టీ నాయకులమని చెప్పుకోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఏపార్టీ అయినా చర్యలు తీసుకుంటుందని, తెలుసుకొని ఆవేశానికి లోను కాకుండా బుద్ధిగా మెదలాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి, బోథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనిష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేశ్వర్ సోమన్న, జుంగల భోజన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్ రావు,పాటిల్, సీనియర్ నాయకులు బాశెట్టి సుదర్శన్,భీంరావు పాటిల్, మహేష్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లటి గూడలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ముగింపు గ్రామసభ





**ఆసిఫాబాద్, జూన్ 8** ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మండలం లోని చిల్లటి గూడ గ్రామపంచాయతీలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ముగింపు గ్రామసభ సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎకోన్ కార్ వినోద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిరే రవీందర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ మౌనిక, ఏపీఓ బుచ్చన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గత 99 రోజుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామస్తుల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ వినోద్ తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు సమన్వయంతో పని చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇన్చార్జి కార్యదర్శికి సన్మానం



**లక్ష్మణ చాంద, జూన్ 8 (ప్రజా జ్యోతి)** మండలంలోని తిర్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఇటీవల కార్యదర్శిగా పని చేసిన వీణ బదిలీపై వెళ్లడంతో ఇన్చార్జి కార్యదర్శిగా వంశీ బాధ్యతలు చేపట్టారు. సోమవారం రోజున గ్రామ సర్పంచ్ గిరిజా రవి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ వార్డు సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# యాకర్ పల్లి లో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**సారంగాపూర్, జూన్ 08,ప్రజా జ్యోతి** మండలంలోని యాకర్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ భవేష్ మిశ్ర సోమవారం తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో వరి పరిశీలించి ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేసి గోదాములకు పంపించాలని వర్షాకాలం ప్రారంభం అవుతుందనీ ఎక్కడా కూడా ధాన్యాన్ని మార్కెట్లో ఉండకుండా చూడాలి అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, కిశోర్ బాబు, తాహసిల్దార్ విజయ్ కాంత్ రావు, సర్పంచ్ వడ్లకొండ దివ్య నవీన్ ,సీఈఓ మల్లేష్, రైతులు,ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్



**సోనాల, జూన్ 08 ( ప్రజాజ్యోతి ):**ఈరోజు మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు రమేష్ బత్తుల బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రమేష్ బత్తుల మాట్లాడుతూ ఇటీవల కాలంలో బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నందు గ్రూప్ తగాదాల వల్ల కార్యకర్త నష్టపోతున్నారని, అందుకే ఈ గ్రూప్ తగాదాలు తట్టుకోలేక బి ఆర్ ఎస్ కండువా కప్పుకున్నానని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కష్టపడ్డ ప్రతీ కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని, పార్టీ బలోపేతం కోసం బత్తుల రమేష్ కష్టపడాలని కచ్చితంగా రానున్న రోజుల్లో పార్టీ తరపున గుర్తింపు అందేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోనాల సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు తుల హరీష్, మృనల్ గౌడ్, యువ నాయకుడు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**ఐటీడీఏ పీవో మంద మక రంద్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 8 (ప్రజా జ్యోతి)** ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖా స్తులపై క్షేత్రస్థాయి లో పరిశీ లించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాల ని ఉట్నూర్ ఐటీడీఏ ఏపీవో జనరల్ వసంతరావు అన్నా రు. సోమవారం కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీ కరించారు. ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన సెమేష్ తనకి బోర్ వెల్ మంజూరు కల్పించాల ని, ఇచ్చోడ మండలం దేవుళ నాయక్ తండా గ్రామానికి చెందిన విశాల్ తనకి ల్యాప్ టాప్ మంజూరు కొరకు అర్జీ కోరారు.ఇంద్రవెల్లి మండలం దొడందా గ్రామానికి చెందిన లక్ష్మి తనకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కల్పించాలని అర్జీ కోరారు. కడెం మండలం ఇష్టంపూర్ గ్రామానికి చెందిన వెంకటి తనకి త్రీఫేస్ కరెంటు ఇప్పించాలని అర్జీ, నార్నూర్ మండలం చిత్తగూడ గ్రామా నికి చెందిన శ్రీలత తనకి ఏదై నా ఉపాధి కల్పించాలని దర ఖాస్తు పెట్టారు. వివిధ ప్రాంతా ల నుండి వచ్చిన ప్రజలు పిం ఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథ కాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిం చాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సం బంధిత అధికారులు పాల్గొన్నారు.

# 74 ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల దరఖాస్తుల స్వీకరణ గడువు జూన్ 10 వరకు పొడిగింపు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 8 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేసే దిశగా జిల్లాలో ఎం పిక చేసిన 74 పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రా రంభించనున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకట నలో తెలిపారు. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్స రానికి (2026-27) గాను ఎంపిక చేసిన 74 పాఠశాలల్లో తాత్కాలిక పద్ధతిలో నియమించేందుకు ఒక ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టులకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని, దరఖాస్తుల స్వీకరణ గడువు నేటితో ము గియనుండగా, మరో రెండు రోజులు (జూన్ 10, 2026) వరకు పొడిగించడం జరిగిందని, ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ నెల 12 న ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఇన్స్ట్ క్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10o2), ఆయా పోస్టుకు ఏడ వ తరగతి పాసై ఉండాలని, తమ దరఖాస్తులో పూర్తి వివరాలు నింపి ఒరిజినల్ సర్టిఫి కెట్లు, రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను జతచేసి, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయు డికి



తేదీ:10-06-2026 సాయంత్రం 4:00 గంటలలోపు అందజేయా లన్నారు. అభ్యర్థుల వయోపరిమితి 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, మహిళలకు 5 సంవత్సరాలు, ఎక్స్-సర్వీస్ పర్సన్స్‌కు 3 సంవత్స రాలు, దివ్యాంగ మహిళలకు 10 సంవత్సరాల వయో సడలింపు ఉంటుందన్నారు. ఎంపిక ప్రక్రియ స్థానికత, మెరిట్ ఆధారంగా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించ బడుతుందని కలెక్టర్ ఆప్రకటన లో పేర్కొన్నారు.

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఆదిలాబాద్ ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 8 (ప్రజా జ్యోతి)** రైతులు రాజులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమి టీ చైర్మన్ బోరంజు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శి వారులోని కోహెడలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన 'అంతర్జాతీయ సమీకృత పండ్ల మా ర్కెట్' తెలంగాణ రైతుల పాలిట వరంగా మారనుందని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా అన్నదాతల కు కలగబోయే అపారమైన ప్రయోజనాలను వివరించారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సుమారు రూ. 2,400 కోట్ల భారీ వ్యయంతో, 240 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఈ మార్కెట్‌ను అత్యాధునిక వ సతులతో నిర్మిస్తున్నారని ఆయన తెలిపారు. దీన్ని కేవలం పండ్లకే పరిమితం చేయకుండా పండ్లు, కూరగాయలతో పాటు డెయిరీ (పాల ఉత్పత్తులు), మాంసం, పూలు లాంటి వి అన్నీ ఒకే చోట దొరికేలా ఒక భారీ 'సమీకృత మార్కెట్ గా తీర్చిదిద్దడం విశేషం అన్నారు. దీనివల్ల ప్రజలకు ఇంట్లోకి కావాల్సిన వన్నీ ఒకే దగ్గర దొ రక డమే కాకుండా పాడి పరిశ్రమ, పశు పోషణపై ఆధార పడిన రైతులకు కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. రై తులు కేవలం వరి, పత్తి, జొ న్న, మొక్కజొన్న వంటి నాలు గైదు పంటలకే పరిమితం కాకుండా, లాభదాయకమైన వ్య వసాయం




వైపు దృష్టి సారించేలా ఈ మార్కెట్ అద్భుత మైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర దక్కుతుందని అన్నారు. రైతుల కోసం నిర్మిస్తున్న ఈ బృహత్తర ప్రాజెక్టుకు ఎలాంటి నిధుల కొరత రాకుండా 'గ్రీన్ ఛానల్' ద్వారా నిధు లు విడుదల చేసి, రాబోయే రెండేళ్లలో నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం వ్యవసాయ రంగం పట్ల వారికున్న చిత్తశుద్ధికి నిదర్శనమని శ్రీకాంత్‌రెడ్డి కొనియాడారు. కూరగాయలు పండ్ల కోసం పక్క రాష్ట్రాల మీద ఆధారపడే పరిస్థితి లే కుండా మన రైతులు పండించిన పంటలకు మన దగ్గరే అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్ సదుపాయం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. దళారుల వ్యవస్థను రూపుమాపి, రైతును రాజును చేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసమే అహర్నిశలు పనిచేస్తోందని, ఈ బృ హత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు ఆయన రైతాంగం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తె లియజేశారు.

# వైభవంగా ప్రజాపాలన గ్రామసభ

**సోనాల, జూన్ 08 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండలంలోని చింతల్ బోరి గ్రామంలో సర్పంచ్ గైక్వాడ్ శ్రీరామ్ అధ్యక్షతన గ్రామసభను వైభవంగా నిర్వహించారు. గ్రామసభకు ప్రత్యేక అధికారిగా సోనాల ఎంపీడీవో మహేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభ నేపథ్యంలో వ్యాధుల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మరియు ప్రతి ఇంటికి తడి చెత్త, పొడి చెత్త బకెట్లు ఇవ్వడం జరుగుతుందని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గైక్వాడ్ శ్రీరామ్, ఏపీవో శ్యాంసుందర్, పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్, ఏఈఓ ఉమా, నాయకులు బుర్కే రాందాస్, వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మిరుగుకు పలకరించిన తొలకరి

నమ్మకంకు వర్షం ..హర్షం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 8 ,( ప్రజాజ్యోతి ).** మృగశిర కార్తెకు తొలకరి పలకరించింది .ప్రకృతి పైన ఆశావాహుల నమ్మకంకు బలం చేకూరేల నిర్మల్ లో సోమవారం మిరుగుకు వర్షపు జల్లులు కురిశాయి. మృగశిర కార్తె ప్రారంభం రోజు వరుణ దేవుడు కరుణించి తొలకరితో భూమాతను పులకరింప చేస్తాడని ఓవిశ్వాసం. జ్యోతిశాస్త్రసమ్మతం.ఈ రోజు కొంతైన భూమి తడిస్తే సంవత్సరాంతం పాడి పంట సమృద్ధిగా వుంటుందని పెద్దలు చెపుతారు. ఊహించిన విధంగానే పలకరించిన తొలకరితో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అగర్‌వాడలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ముగింపు గ్రామసభ

అభివృద్ధి పనుల వివరాల వెల్లడి.. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచన



**కెరమెరి, జూన్ 8 ప్రజా జ్యోతి** కేరమెరి మండలంలోని అగర్వాడ గ్రామపంచాయతి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "99" రోజుల ముగింపు గ్రామసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత 99 రోజులుగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, వాటి పురోగతిని గ్రామస్థులకు వివరించారు. సభలో సర్పంచ్ వడుగురే రోజా సొనాజీ మాట్లాడుతూ వర్షా కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు పరిశుభ్రత పాటించాలని, కాలుష్యానికి కారణమయ్యే పదార్థాలను వినియో గించరాదని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎంపీడీ ఓ ఎండి ఆంజద్ పాషా మాట్లాడుతూ గ్రామపంచాయతీలో మంజూరైన ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో నరేగా అధికారి మల్లయ్య, వ్యవసాయ అధికారి రాము, టెక్నికల్ అసిస్టెంట్ రవి, మహిళా సంఘాల అధికారి సుబ్బారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు, ఉపసర్పంచ్ ముతా సుజాత, వార్డు సభ్యులు శంకర్, చంద్రకళ, హనుమంతరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండి సిరాజ్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకుడు ఆత్రం తిరుపతి, అంగన్‌వాడీ కార్యకర్త చంద్రకళ, ఆశా కార్యకర్త కైనుబాయి, గ్రామ పెద్దలు పటేల్ భీంరావ్, దత్తు, వసంత్, నారాయణ్, సోము తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి





## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 8 (ప్రజా జ్యోతి)**గ్రామాల్లో మౌలిక వసతుల క ల్పన, సమగ్ర రూపాంతరం కేవలం ప్రజా భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమ వారం నార్నూర్ మండలం కొత్తపల్లి (హెచ్) గ్రామంలోని నిర్వహించిన గ్రామ సభకు ఆ యన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. గ్రామసభలో గ్రా మస్తుల నుంచి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి త క్షణమే నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వ్యవసాయం వర్ష పాతంపైనే ఆధారపడి ఉన్నందున, రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంచుకోవాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి ఆశించిన వర్షాలు పడకపోతే పెసర్లు, కందులు, మినుములు, సోయా బీన్ వంటి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలన్నారు. ముందస్తు విత్తనాలు వేసి నష్ట పోవద్దని, పదును పడ్డాకే వి త్తాలని వ్యవసాయ అధికారుల సలహాలను గుర్తు చేశారు. అలాగే తక్కువ ధరకే అమ్మే నకిలీ విత్తనాలను నమ్మి మోసపోవద్దని, కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన లైసెన్స్‌డ్ డీలర్ల వద్దే కొనుగోలు చేసి రసీదులు భద్రపరుచుకోవాలని హెచ్చరించారు. నకిలీ విత్త నాలు విక్రయించే వారిపై సమాచారం ఇస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ టాయిలెట్లను, పుల్లబాయి– దేవిదాస్ లబ్ధిదారుల ఇంది రమ్మ ఇళ్ల గృహ గృహప్రవేశా నికి ముఖ్య అతిథిగా హాజరై కలెక్టర్ ప్రారంభించారు. ఈ కా ర్యక్రమంలో ఉట్నూర్ ఆర్డీఓ మోహన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, తహసీల్దార్ రాజలింగు, ఎంపీ డీవో పుల్లారావు, సర్పంచ్ చవాన్ దిగంబర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతగా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఉట్నూర్ మ్యాదరి వాడ లొ అభివృద్ధి పనులకు భూమి పూజ**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 8 (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాలలో అభివృ ద్ధి పనులను వేగవంతంగా నా ణ్యతతో పూర్తి చేయాలని ఖా నాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ ఆదేశించారు. ఆదిలా బాద్ జిల్లా ఉట్నూర్ మండ లం మ్యాదరివాడ లో సీసీ రో డ్స్, డ్రైనేజీల నిర్మా ణానికి టెంకాయ కొట్టి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు. త్వరత గతిన నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజా ప్రభుత్వం లో గ్రామాల అబివృద్ధికి కృషి చేస్తున్నాం అన్నారు.గ్రామాల్లో అబివృద్ధి అదికార పార్టీతోనే సాధ్యం ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నుంచి రూ.21 వేల నష్టపరిహారం చెక్కు

**రాథోడ్ రమేష్ చొరవతో బాధితుడికి ఊరట**




**కెరమెరి, జూన్ 8 ప్రజా జ్యోతి** : కెరమెరి మండలం కరంజీవాడ గ్రామానికి చెందిన యావారే ప్రకాష్‌కు విద్యుత్ శాఖ తరపున రూ.21 వేల నష్టపరిహారం చెక్కును అధికారులు సోమవారం అందజేశారు.ఇటీవల గాలి దుమారం కారణంగా విద్యుత్ తీగలు తెగిపడి ప్రకాష్‌కు చెందిన మేకల మందపై పడటంతో మూడు మేకలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ చొరవ తీసుకుని బాధితుడికి నష్టపరిహారం అందేలా విద్యుత్ శాఖకు దరఖాస్తు చేయించారు.దరఖాస్తును పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు మూడు మేకల మరణానికి గాను మంజూరైన రూ.21 వేల నష్టపరిహారం చెక్కును బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా రాథోడ్ రమేష్ మాట్లాడుతూ, బాధితుడి సమస్యను సానుకూలంగా స్పందించి నష్టపరిహారం అందించిన జిల్లా విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరిహారం బాధిత కుటుంబానికి కొంతమేర ఊరటనిస్తుందని పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఎస్సై డి మహీందర్

**వాంకిడి పోలీస్ స్టేషన్‌లో అవగాహన కరపత్రాల ఆవిష్కరణ**

**సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**



**ఆసిఫాబాద్ జూన్ 8 ప్రజా జ్యోతి** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి పోలీస్ స్టేషన్‌లో సోమవారం సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన కరపత్రాలను అదనపు ఎస్సై డి మహీందర్ విడుదల చేశారు. సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నివారణ, రోడ్ సేఫ్టీ నియమాలు, భారత రాజ్యాంగ పీఠిక, ప్లాస్టిక్ నివారణ, అడవుల సంరక్షణ, సమాచార హక్కు చట్టంపై రూపొందించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయ మన్నారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ తెలపవద్దని సూచించారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలని, ఉన్నతంగా చదువుకొని లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం భీంరావ్, జిల్లా మీడియా కన్వీనర్ తిరుపతి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జేత్వాన్ బుద్ధ విహార్‌లో గోడపత్రాల ఆవిష్కరణ

**భారీగా తరలిరావాలి: డా. అశోక్ మహుల్కర్ పిలుపు**



**ఆసిఫాబాద్ జూన్ 8 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని ఖమానా గ్రామంలో ఈ నెల 13న నిర్వహించనున్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డా.అశోక్ మహుల్కర్ పిలుపునిచ్చారు. సోమవారం జేత్వాన్ బుద్ధ విహార్‌లో కార్యక్రమ గోడపత్రాలను విడుదల చేశారు. చిన్న గ్రామంలో పూలే విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని, పూలే దంపతుల ఆశయాలను ప్రజలు ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గం సందీప్, దుర్గం దుర్గాజీ, విజయ్, దుర్గం సునీల్ కుమార్, రోషన్, శ్యాంరావు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ పై ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన






సిరికొండ మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

పలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

పలకరింపులు, ఓదార్పులు

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 8 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం పలు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. గ్రామీణ ప్రాంతా లను సందర్శిస్తూ బైక్ పై హల్చల్ చేశారు. అకస్మాత్తుగా ఎమ్మెల్యే మోటార్ సైకిల్ పై రావడం పట్ల పలువురు గిరి జనులు ఆశ్చర్యపోయారు. ఎలాంటి సమాచారం లేకుండా సామాన్యునిగా బైకుపై మారుమూల గ్రామీణ ప్రాంతాలను సందర్శించారు. వా గులు, వంకలు దాటుతూ గిరిజనులను ఆశ్చర్యపరిచారు. సోమవారం సిరికొండ మండలం లోని పలు మారు మూల గ్రామీణ ప్రాంతాల్లో ఎ మ్మెల్యే బొజ్జు పటేల్ విస్తృత పర్యటన జరిపారు. గ్రామస్తులను, యువకులను పలకరిస్తూ ఓదారుస్తూ ఆప్యాయంగా అక్కున చేర్చుకుంటూ గిరిజనులలో మమేకమయ్యారు. గ్రామీణ ప్రాంతాలలో ప్ర జలు ఎదుర్కొంటున్న సమ స్యలను స్వయంగా ఇంటింట తిరిగి అడిగి తెలుసుకున్నారు. పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. సాత్ మోరి గ్రామంలో పర్యటించి అకాల వర్షాలకు ఇల్లు కొట్టుక పోయిన వారిఇల్లు కూలిపోయిన, కరెంటు స్తంభాలు విరిగి ఇళ్ల పై పడిన బాది తులని ప్రతి ఒక్కరిని పరామర్శించి ఎలాంటి ఆందోళన చెందవద్దని తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. బాధితులకు త్వరలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఫారెస్ట్ అధికారులు సిరికొండ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల మహిళలకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా ఉండాలని తగు సలహా సూచనలు చేశారు. ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి వాటి పరిష్కా రానికి చర్యలు తీసుకో వాలని స్థానిక అధికారులకు ఆదే శాలు జారీ చేశారు. మృతులకు టుంబాలను సందర్శించి బాధితులను పరామర్శించారు. సాత్ మోరి గ్రామంలో పర్యటించి అకాల వర్షాలకు ఇల్లు కొట్టుకపోయిన, ఇల్లుకూలి పోయిన,కరెంటు స్తంభాలు పడి ఇళ్ల దెబ్బతిన్న బాదితులను, ప్రతి ఒక్కరిని పరామర్శించి త్వరలో బాధి తులందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హా మీ ఇచ్చారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్య లను తెలుసుకొని సత్వరమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు స్థానిక నాయకులు ఉన్నారు.

## ఈదురు గాలుల వర్షానికి కూలిన ఇళ్లు



**సిరికొండ, జూన్ 8 (ప్రజా జ్యోతి)** సోమవారం ఒక్కసారిగా కురి సిన ఈదురుగాలిల వర్షానికి ఓ పేద కుటుంబానికి చెందిన ఇళు కూలిపోయింది. పేదరికంలో ఉన్న వారి ఇల్లు ఒక్కసారిగా కూలిపోవడం వల్ల ఆకుటుంబ సభ్యులు వీధి పాల య్యారు. నిత్యం కూలీ నాలి పనిచేసి నివసించే ఆకుటుంబ సభ్యులు ఒక్క సారి వీధి పాలు కావడం ఆకాలనీ వాసులను చలించి వేసింది. ఈ దురు గాలులతో వచ్చిన భారీ వర్షానికి నగేష్ కాలనీ చెంది న షేక్ ఆరీఫా రేకులు కొట్టుక పోయాయి.గోడలు పడ్డిపోయా యి. వారికి మాజీ ఉప సర్పంచ్ తోకల చిన్న రాజన్న (చందు )ఆర్థిక సాయం చేశారు" ఈ కార్యక్రమంలో సామా జిక సేవకు లు గణేష్,సంతోష్, స్వామి, వాహిద్, నవీద్, రు ద్రారపు మల్లేష్ ఉన్నారు.

## నిలోఫర్‌లో వైద్యులు నిరసన

**హైదరాబాద్ :** నిలోఫర్ ఆస్పత్రిలో పీజీ వైద్యుడిపై రోగి సహాయకుడి దాడి చేయడాన్ని నిరసిస్తూ, పీజీ వైద్యులు విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. మూడు రోజులక్రితం డాక్టర్స్ పై దాడి జరిగినా అధికారులు, పోలీసులు పట్టించుకోలేదని వారన్నారు. పిజి విద్య విద్యార్థులపై రోగి సహాయకులు దాడి చేయడాని నిరసిస్తూ...దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్న బాలికను ఆసుపత్రికి తీసుకొచ్చారు. వచ్చిన మొదటి రోజునుండి బాలిక తాలూకు కుటుంబసభ్యులు ఐసీయూలో పదుల సంఖ్యలో వచ్చి తీవ్ర ఇబ్బందులు పెట్టారు. శని వారం అర్ధరాత్రి రోగి సహాయకుడు ఐసీయూలోకి వచ్చి వాగ్వాదం చేసి డాక్టర్ పై రోగి సహాయకుడు దాడికి దిగారు. వెంటనే ఎస్పీఎఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసారని అన్నారు. ఎస్పిఎఫ్ పోలీసులు డాక్టర్స్ కు కాకుండా దాడికి పాల్పడిన వారికే మద్దత్తు పలకడానికి పిజి వైద్యులు తీవ్రంగా ఖండించారు నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన ...అప్పటికి పోలీసులు పట్టించుకోకపోవడం తో పిజి వైద్యులు విధులు బహిష్కరించి ఆందోళ చేపట్టారు.

## ముషీరాబాద్ లో పెద్ద ఎత్తున చేపల అమ్మకాలు

**హైదరాబాద్ :** మృగశిర కార్తె సందర్భంగా నగరంలోని అతిపెద్దదైన ముషీరాబాద్ చేపల మార్కెట్లో పెద్ద ఎత్తున చేపల అమ్మకాలు కొనసాగాయి. స్థానికులతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, చిరు వ్యాపారులు పెద్ద ఎత్తున మార్కెట్కు తరలివచ్చి చేపలు కొనుగోలు చేశారు .దీంతో మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము రెండు గంటల నుంచి వ్యాపారాన్ని ప్రారంభించారు. మృగశిర కార్తె సోమవారం రావడం వల్ల అమ్మకాలు కొంత తగ్గాయని స్థానిక గంగపుత్ర సంఘం నాయకుడు జీ. ప్రసాద్ తెలిపారు. కొనుగోలుదారులు మోసపోకుండా తూనికల కొలతల శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులపై కేసులు నమోదు చేశారుపోలీసులు

## అన్నదాతలకు ముఖ్యమంత్రి రేవంత్ శుభాకాంక్షలు

**హైదరాబాద్ :** వానాకాలం వ్యవసాయానికి శ్రీకారం చుట్టే మృగశిర కార్తె ప్రారంభమవుతున్న ఈ శుభ సందర్భంలో అన్నదాతలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయం పండుగగా, తొలకరి పలకరింపు రైతులు, రైతు కూలీల ఇళ్లల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు. వాతావరణ శాఖ, రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచనలను పరిగణలోకి తీసుకుని రైతులు పంటలకు సిద్ధం కావాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో వేగంగా వస్తున్న మార్పులు, కొన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ముందస్తు అంచనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రైతాంగాన్ని కోరారు. కొన్ని పరిమితమైన పంటల సాగుపైన దృష్టి సారించడం వల్ల పప్పుధాన్యాలు, వేరుశనగ, పెసలు, మినుములు, నువ్వులు వంటి పంటలను దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలను అధిగమించడంతో పాటు వరుసగా ఒకే పంటను సాగు చేయడం వల్ల నేల సారం తగ్గి తెగుళ్ల సమస్యలు కూడా పెరుగుతున్నాయని, వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా పంట మార్పిడి వల్ల నేల సారం పెరగడమే కాకుండా దీర్ఘకాలంలో అధిక దిగుబడులు అందించే పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ మృగశిర కార్తె అన్నదాతలకు శుభారంభం కావాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పుష్కలమైన పంటలు పండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## కామారెడ్డిలో యూరియా కష్టాలు

**కామారెడ్డి :** కామారెడ్డి జిల్లాలో రైతులు యూరియా దొరకక ఇబ్బంది పడుతున్నారు. యాప్ విధానం ద్వారా యూరియాను బుక్ చేసుకోవడం కష్టమవుతుందంటూ సొసైటీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. యూరియాను యాప్ విధానం ద్వారా అందించడం రద్దుచేసి మ్యానువల్ పద్ధతిలో అందించాలని రైతుల డిమాండ్. సదాశివ నగర్ మండలం పద్మా జీవాడి ఎక్స్ రోడ్ సొసైటీ ముందు ఆందోళనకు దిగారు. యూరియా బ్లాక్ మార్కెట్లకు తరలిపోతుందని, కాంగ్రెస్ నాయకులకు కనుసన్నల్లోనే యూరియా అందజేస్తున్నారని సొసైటీ ముందు నిరసన తెలిపారు. సదాశివ నగర్ మండలంలో ఏ ఒక్క సొసైటీలో యూరియా దొరకడంలేదు. బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్, బీర్కూర్ మండలంలోని రైతులకు దొరకడంలేదు. మహారాష్ట్రలోని దెగ్లూరు నుండి యూరియాను రైతులు బ్లాక్ మార్కెట్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు.

## తమను దూషించిన వారు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి.

**కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.**

**లేనిపక్షంలో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం.**

తమను దూషించిన సెంట్రింగ్ కార్మిక సంఘాల పై చర్యలు తీసుకోవాలంటూ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో ఆగ్రహం వ్యక్తమైంది. పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో కార్మికులు సోమవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నిర్మాణ రంగంలో రక్తాన్ని చెమటగా మార్చే కార్మికులను దళారీలు, మోసగాళ్లు అంటూ సెంట్రింగ్ కార్మిక సంఘాలు చేసిన అనుచిత వ్యాఖ్యలపై కార్మిక లోకం భగ్గుమంది.భవన నిర్మాణ కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడితే సహించేది లేదని మేస్త్రీల సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు. ఘట్కేసర్ సర్కిల్, 8వ డివిజన్ పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సోమవారం ఉదయం నుంచే వాతావరణం వేడెక్కింది. తమను దుర్భాషలాడిన సెంట్రింగ్ సంఘాల వారికి వ్యతిరేకంగా కార్మికులు రోడ్లపైకి వచ్చి భారీ

# ప్రజలలో నమ్మకం పెంచే విధంగా పోలీసు విధులను నిర్వర్తించాలి

**సిబ్బంది విధుల పట్ల పర్యవేక్షణ ఉండాలి**

**స్టేషన్ రికార్డులను ఎప్పటిక ప్పుడు నవీకరిస్తూ, పెండెన్సీ లేకుండా చూడాలి**

**సిరికొండ పోలీస్ స్టేషన్ పరిశీలన ఉట్నూర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టె ఐపీఎస్**

**సిరికొండ, జూన్ 8, (ప్రజా జ్యోతి)**ప్రజలలో నమ్మకం పెంచే విధంగా పోలీసులు విధులను నిర్వర్తించాలని, సిబ్బంది విధుల పట్ల తరచుగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని, స్టేషన్ రికార్డులను ఎప్పటి కప్పుడు నవీకరిస్తూ పెండెన్సీ లేకుండా చూడాలని ఉట్నూర్ ఏఎస్పీ రిత్విక్ సాయి కొట్టే ఐపీఎస్ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం ఆదిలాబాద్ జిల్లాలోని సిరికొండ పోలీస్ స్టేషన్‌ను ఉట్నూర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టె ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మొదటగా ఎస్ఐ విక్రమ్ పూల మొక్క అంద జేసి ఆహ్వానించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల స్థితిగతులపై ఆరా తీశారు. పోలీసు యూనిఫాం గొప్పతనాన్ని తెలియ జేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బందికి కేటాయించిన వస్తువులను వారి సర్వీస్ రికార్డులను పరిశీలించారు. తదుపరి ఉట్నూర్ ఏఎస్పి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్య వేక్షించాలన్నారు. మండల పరిధిలో మండల పరిధిలో ప్రజల తో సత్సంబంధాలను ఏర్పరచు కోవాలని గ్రామాలను సందర్శిస్తూ ఉండాలని తెలిపారు. గంజాయి గుడుంబా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలని గంజాయి వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందనే విషయాన్ని తెలియజేసి చైతన్య పరచాలని సూచించారు. ప్రజలలో పోలీసుల పట్ల ఉన్న గౌరవాన్ని నమ్మకాన్ని పెంచే విధంగా దర్యాప్తులను చేపట్టి, పోలీస్ స్టేషన్ నందు



ఎలాంటి పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరి స్తూ బాధితుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయిస్తూ వారికి శాశ్వత పరిష్కారం చూపించాలి అని తెలిపారు. సిబ్బంది మంచి ప్రవర్తన, క్రమ శిక్షణను కలిగి ఉండాలని విధులలో నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. చిన్న చిన్న నేరాలు జరిగినప్పుడే వాటిని అరికట్టాలని సూచించారు. మహిళల పట్ల వేధింపుల పై చిన్నారుల పట్ల జరుగు నేరాలపై బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటిని అరికట్టే దిశగా కృషి చే యాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ రౌడీషీటర్లను, సస్పెక్ట్ షీట్లను తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని, వారి స్థితిగతులను తెలుసుకుంటూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సీఐ సిహెచ్ రమేష్, ఎస్సై విక్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి ,సిరికొండ మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే



**వాగులు దాటుతూ కష్టాలు తెలుసుకుంటూ ద్విచక్రవాహనం పై ప్రజల కొరకు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఇంద్రవెల్లి/ సిరికొండ, జూన్ 8 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లో సోమవారం నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విస్తృతంగా పర్యటించారు.పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఇంద్రవెల్లి మండలంలోని హీరాపూర్,మారుతిగూడ్,గౌకిల్ నగర్, గ్రామాల్లో అంగన్వా డీ భవన నిర్మాణాలకు టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తోందని, రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలతో గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల భవనలు, మహిళా సంఘాలకు వివో భవనాలు నిర్మాణాలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, పభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని, నాయకులకు, స ర్పంచులకు ఎమ్మెల్యే సూచించారు. త్వరతిగతిన నాణ్యతతో



పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

**సిరికొండ మండలంలో పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే**

సిరికొండ మండలంలోని పలు మారుమూల గ్రామాల్లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పర్యటించారు. గ్రామాల్లోని సమస్యలను సర్పంచులు, గ్రామ పెద్దలతో మాట్లాడి తెలుసుకున్నారు, వాయిపేట్,ఫకీర్ నాయక్ తండా,సాత్మోరి గ్రామాల్లో వారికి అవసరమైన రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వెంటనే ప్రక్రియ మొదలు పెట్టాలని అధికా రులను ఆదేశించారు.ఫకీర్ నాయక్ తండా లో సోమవారం ట్రాక్టర్ బోల్తా పడి మర ణించిన బాధిత ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. సాత్మోరిలో గాలి, వానతో ఇంటి పై కప్పు లు లేచిపోయిన ఇళ్లను సందర్శించి వారికి అండగా నిలు స్తామని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తించి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. గ్రా మాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు, అధికారులు, ఇంద్రవెల్లి, సిరికొండ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌లు



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 8 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని గిరి జన డిగ్రీ కళాశాలలో ఈనెల 12,13 తేదీలలో 2026- 27 విద్యాసంవత్సరానికి గాను తక్షణ ప్రవేశాలు ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంశివకృష్ణ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంట ర్మీడియట్ పూర్తి చేసిన విద్యా ర్థులకు డిగ్రీలో చేరేందుకు ఇది సదవకాశమని ఆయన తెలిపారు. బిఏ, బికాం (సిఏ ) బి ఎస్సి బిజెడ్ సి, ఎంపీసీఎస్, డాటా సైన్స్ కోర్సులు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు టీ సీ, ఒరిజి నల్ ధ్రువీకరణ పత్రాలతో క ళాశాలకు నేరుగా హాజరై ప్రవే శం పొందవచ్చని సూచించా రు. వివరాలకై 77027525 76,9849390495 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## కేరమెరి మాలి సంఘం కమిటీ వేణుకు ఘన సన్మానం



**కేరమేరి జూన్ 8**(ప్రజా జ్యోతి కేరమేరి మండల్ కేంద్రములోని మాలి సంఘం కమిటీ ఆధ్వర్యంలో సల్వతో సన్మనిచ్చారు కేళి బి గ్రామనికి చెందిన మొదటి సారి గ్రామీణ ప్రాంతాము నుండి గౌత్రే జోగాజీ రుక్మబాయ్ దంపతులకు కుమారుడు అగ్ని విర్ ఎంపిక కావడంతో చాలా సంతోషంగా గౌరవము అని మండలం అధ్యక్షులు తిరుపతి అన్నారు వేణుకు భవిష్యత్తులో దేశ సేవలు మరింత ఉన్నత స్థాయికి చేరాలని అందరూ కోరుకుంటున్నాం మాలి సంఘం మండల కమిటీ తరపున అగ్ని విర్ ఉద్యోగానికి ఎంపిక కావడంతోశుభాకాంక్షలు తెలియజేశారు

## బోల్లారం లో చైన్ స్నాచింగ్

**మేడ్చల్ :** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున చోరీ కలకలం రేపింది. చింతల బజార్ గంగపుత్ర సంఘం వెనుక కాలనీలో ఘటన జరిగింది. ఇంటి ముందు వాకిలి ఊడుస్తున్న మహిళపై దుండగుడి దాడి జరిగింది. ముఖంపై మత్తు పౌడర్ చల్లి బంగారు పుస్తెలతాడు అపహరణ జరిగింది. బాధితురాలు రాంప్రసాద్ భార్య.. సుమారు 7 తులాల బంగారం చోరీ అయింది. సమాచారం అందుకున్న వెంటనే బొల్లారం పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దుండగుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.